RNI NO. TELTEL/2021/81092
Published from Jagtial
Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 256 వెల - రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు
prajamantalu.com

ఆదివారం 22, జనవరి 2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## గణతంత్ర వేడుకల అతిథిగా ఈజిప్ట్ అధ్యక్షుడు

### 24న ఢిల్లీకి రానున్న అబ్దెల్ ఫతా అల్-సిసీ



న్యూఢిల్లీ,జనవరి21(ప్రజామంటలు): భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా ఈజిప్ట అధ్యక్షుడు అబ్దెల్ ఫతా అల్-సిసీ హాజరుకానున్నారు. కేంద్ర ప్రభుత్వ ఆహ్వానం మేరకు ఆయన జనవరి 24న ఢిల్లీకి రానున్నారు. ఆ తర్వాతి రోజు ప్రధాని మోడీతో సమావేశమై ద్వైపాక్షిక చర్చలు జరుపుతారని ప్రభుత్వం ప్రకటించింది. ఈజిప్ట అధ్యక్షుడు, ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్‌తోనూ సమావేశమం కానున్నారు. రిపబ్లిక్ డేకు పశ్చిమాసియా

మిగతా... 2లో




# గడపగడపకూ పాదయాత్ర..

- రెండు నెలల పాటు హాథ్‌సే హాథ్ జోడో యాత్ర
- గడపగడపకూ తీసుకువెల్లెందుకు పార్టీ ప్రణాళికలు
- ఫిబ్రవరి 6 నుంచి రేవంత్‌రెడ్డి పాదయాత్ర
- 50 నియోజకవర్గాలకు తగ్గకుండా యాత్ర
- నేతలంతా ఐక్యంగా హాథ్ సే హాథ్ జోడో యాత్ర చేయండి
- నేను ఎవరికీ అనుకూలం కాదు.. వ్యతిరేకం కాదు
- అనవసర ఆలోచనలు పక్కనపెట్టండి
- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మాణిక్‌రావు ఠాక్రే

హైదరాబాద్,జనవరి21(ప్రజామంటలు): నేను ఎవరికీ అనుకూలం కాదు.. వ్యతిరేకం కాదు. అలాంటి ఆలోచన ఉంటే పక్కనపెట్టండి. అధిష్ఠానం చెప్పింది చేయడమే నా విధి" అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మాణిక్‌రావు ఠాక్రే పార్టీ నేతలకు స్పష్టం చేశారు. శనివారం గాంధీభవన్‌లో నిర్వహించిన పీసీసీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ... భారత్ జోడో యాత్ర మాదిరిగానే తెలంగాణలో రెండు నెలల పాటు చేపట్టనున్న హాథ్‌సే హాథ్ జోడో కార్యక్రమాన్ని గడపగడపకూ తీసుకువెళ్లాలని సూచించారు."ఎముకలు కొరికే చలిలో రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్ర చేశారు. యాత్ర లక్ష్యాలను ఇంటింటికీ తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉంది. నేతలంతా ఐక్యంగా హాథ్ సే హాథ్ జోడో యాత్ర చేయండి. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి 50 నియోజకవర్గాలకు తగ్గకుండా యాత్ర చేస్తారు. మిగిలిన సీనియర్లు కూడా 20.. 30 నియోజకవర్గాల్లో యాత్ర చేయాలి. వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ యాత్రను విజయవంతం చేయాలి. అంతా ఐక్యంగా పనిచేస్తే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవడం, అధికారంలోకి రావడం ఖాయం. సమస్యలు ఉంటే చెప్పండి. నాకు ఫోన్ చేయండి. ఎప్పుడూ అందుబాటులోనే ఉంటా. పార్టీకి నష్టం చేసేలా ఎవరూ మీడియా ముందు మాట్లాడొద్దు" అని ఠాక్రే పార్టీ నేతలకు సూచించారు. ఈ సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, ముగ్గురు ఏఐసీసీ కార్యదర్శులు పాల్గొన్నారు. తెలంగాణలో ఫిబ్రవరి 6 నుంచి రెండు నెలల పాటు హాథ్ సే

మిగతా... 2లో

# బడ్జెట్‌పై కసరత్తు

### రూ.3లక్షల కోట్ల రాష్ట్ర బడ్జెట్?

- బడ్జెట్‌లో సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యం
- ప్రాజెక్టుల నిర్మాణానికి పెద్దపీట
- రూ.37,000కోట్లు కేటాయించే అవకాశం
- కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.16 వేల కోట్లతో బడ్జెట్‌లో రూపకల్పన
- రాష్ట్రబడ్జెట్ ప్రతిపాదనలపై సీఎం కేసీఆర్ సమీక్ష
- మంత్రి హరీశ్‌రావు, సంబంధిత అధికారులతో చర్చ



హైదరాబాద్,జనవరి21(ప్రజామంటలు): రాష్ట్ర బడ్జెట్ ప్రతిపాదనలపై సీఎం కేసీఆర్ ప్రగతిభవన్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావు, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్, అధికారులు పాల్గొన్నారు. ఈ ఏడాది బడ్జెట్‌లో సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఈ ఆర్థిక సంవత్సరం ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌లో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి పెద్ద పీట వేయనున్నారు. ఇందుకోసం సుమారు రూ.37,000

మిగతా... 2లో

# ఉపాధ్యాయ దంపతుల ఆందోళన ఉద్రిక్తం

### డీఎస్సీ కార్యాలయం ముందు ఉపాధ్యాయులు మౌన దీక్ష



హైదరాబాద్,జనవరి21(ప్రజామంటలు): భార్య భర్తలు ఒకో చోట పనిచేసేలా బదిలీలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ దంపతులు చేపట్టిన పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కార్యాలయ ముట్టడి రణరంగంగా మారింది. లక్డీకాపూల్‌లోని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట మౌన దీక్షకు ఉపాధ్యాయ స్పౌస్ ఫోరమ్ పిలుపునిచ్చింది. దీంతో కమిషనర్ కార్యాలయం వద్దకు చేరుకుంటున్న ఉపాధ్యాయులను ఎక్కడికక్కడ పోలీసులు

మిగతా... 2లో

## ఈ నెల 27న ప్రధాని పరీక్షా పే చర్చ

- విద్యార్థులతో మాట్లాడనున్న మోదీ

న్యూఢిల్లీ,జనవరి21(ప్రజామంటలు): పరీక్షల కారణంగా ఎదురయ్యే ఒత్తిడిని జయించేందుకు ప్రధాని మోదీ విద్యార్థులకు గైడెన్స్ ఇస్తూ 'పరీక్షా పే చర్చ' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ప్రతి



సంవత్సరం జరుగుతున్న ఈ ప్రోగ్రామ్.. 2023లో కూడా జరగనుంది. పరీక్ష పే చర్చ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించేందుకు బీజేపీ సన్నాహాలు చేస్తోంది. ప్రతి ఏడాది వార్షిక పరీక్షలకు ముందు 'పరీక్షా పే చర్చ' పేరుతో విద్యార్థులతో ప్రధాని ఇంటరాక్ట్ అవుతారు. ఈ సారి ఈ కార్యక్రమంలో విద్యార్థుల భాగస్వామ్యం పెంచే విధంగా బీజేపీ ప్లాన్ చేస్తోంది.

మిగతా... 2లో

## ఎస్ఎస్‌సీలో రిక్రూట్‌మెంట్

- పోస్టుల భర్తీకి అధికారికంగా నోటిఫికేషన్ జారీ
- 11,409 కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు

న్యూఢిల్లీ,జనవరి21(ప్రజామంటలు): కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖలకు చెందిన సంస్థల్లో కర్లికల్ పోస్టులను భర్తీ చేయడానికి స్టాఫ్





సెలక్షన్ కమిషన్ రిక్రూట్‌మెంట్ పరీక్షలను నిర్వహిస్తుంటుంది. తాజాగా మల్టీ-టాస్కింగ్ (నాన్-టెక్నికల్) స్టాఫ్, హవల్దార్ పోస్టుల భర్తీకి అధికారికంగా నోటిఫికేషన్ జారీ చేసింది. దరఖాస్తు ప్రక్రియ ఇప్పటికే ప్రారంభం కాగా.. ఫిబ్రవరి 17తో ముగియనుంది. ఇదిలా ఉండగా.. వివిధ కేంద్ర మంత్రిత్వశాఖల్లోని గ్రూప్- బి, గ్రూప్-సి ఉద్యోగాల కోసం నిర్వహించే స్టాఫ్ సెలక్షన్

మిగతా... 2లో

## 13న తెలంగాణకు మోడీ

- ప్రధాని మోడీ తెలంగాణ పర్యటన ఖరారు
- వచ్చేనెల 13న హైదరాబాద్‌కు రానున్నట్లు వెల్లడి
- సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణకు శంకుస్థాపన
- అదేరోజు పరేడ్ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభ

న్యూఢిల్లీ,జనవరి21(ప్రజామంటలు): ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణ పర్యటనకు షెడ్యూల్ ఖరారు అయింది. ఫిబ్రవరి 13న



హైదరాబాద్‌కు మోదీ రానున్నారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ఆధునీకరణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే భారీ బహిరంగ సభలో

మిగతా... 2లో

## ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్

- 8 మంది సభ్యులతో ప్రణాళికలు సిద్ధం

న్యూఢిల్లీ,జనవరి21(ప్రజామంటలు): ప్రస్తుత భారత ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. కరోనా విజృంభించిన గత రెండేళ్లలో ఆమె ఆర్థిక



మంత్రిత్వ శాఖకు పూర్తి బాధ్యత వహించారు. కాగా ఈసారి బడ్జెట్ రూపొందించడంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కి తన టీమ్‌లోని 8 మంది సభ్యులు హెల్ప్ చేస్తున్నారు. ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి అజయ్ సేథ్ కర్ణాటక కేడర్‌కు చెందిన 1987-బ్యాచ్ IAS అధికారి. ఆయన బడ్జెట్ విభజన పర్యవేక్షించే బాధ్యతను తన భుజాలకి ఎత్తుకున్నారు. +20 సెంట్రల్ బ్యాంక్, ఆర్థిక మంత్రి

మిగతా... 2లో

## జమ్ముకశ్మీర్‌లో జంట పేలుళ్లు

### ఏడుగురికి తీవ్రగాయాలు


నర్వాల్,జనవరి21(ప్రజామంటలు): జమ్ముకశ్మీర్ నర్వాల్‌లో శనివారం ఉదయం జంట పేలుళ్లు సంభవించాయి. ట్రాన్స్‌పోర్ట్ నగర్ యార్డ్ నంబర్ 7లో ఈ ఘటన జరిగింది. ఈ దుర్ఘటనలో ఏడుగురు గాయపడినట్లు అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్



(జమ్మూ) ముఖేష్ సింగ్ వెల్లడించారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. దీన్ని ఉగ్రదాడిగా పోలీసులు అనుమానిస్తున్నారు. పేలుళ్లకు గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఫోరెన్సిక్ నిపు ణులు పేలుడు సంభవించిన ప్రదేశంలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. పేలుళ్ల నేపథ్యంలో ఆ ప్రాంతంలో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. సెర్చ్ ఆపరేషన్‌లో భాగంగా వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. మరోవైపు కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ శుక్రవారం నుంచి జమ్మూకశ్మీర్‌లో జోడో యాత్ర ప్రారంభించారు. జనవరి 30న శ్రీనగర్‌లో యాత్ర ముగుస్తుంది.



### ప్రజానాడి



## కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలి

- అందరం కలిసి పని చేయకపోవడం వల్ల ఎన్నికల్లో ఓడిపోయాం
- కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వల్ల పార్టీకి నష్టం
- కోమటిరెడ్డిపై కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్, జనవరి21 (ప్రజామంటలు): తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పై అదే పార్టీకి చెందిన కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. అందరం కలిసి పని చేయకపోవడం వల్ల ఎన్నికల్లో ఓడిపోయాం. ఇప్పటికైనా కలిసికట్టుగా పని చేయాలి. అలాగే పార్టీకి నష్టం చేకూర్చిన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని కొండా సురేఖ వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారాయి.ఇదిలా ఉంటే నిన్న కాంగ్రెస్ కొత్త ఇంఛార్జి మాణిక్ రావు ఠాక్రే తెలంగాణకు వచ్చారు. ఈ క్రమంలో గాంధీభవన్ లో పలువురు కాంగ్రెస్ నాయకులతో సమావేశం అయ్యారు. చాలా రోజుల తరువాత కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కూడా గాంధీభవన్ కు వచ్చారు. ఆ సమయంలో రేవంత్ రెడ్డితో కోమటిరెడ్డి భేటీ అయ్యారు. ఈ భేటీతో కోమటిరెడ్డి, రేవంత్ మధ్య సయోధ్య కుదిరింది. వెంకట్ రెడ్డి మనసు మార్చుకున్నారని ఆయన వ్యాఖ్యలను బట్టి అర్థం అయింది. ఈ సమయంలో కొండా సురేఖ వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపే అవకాశాలు ఉన్నాయి. ఇదిలా ఉంటే తెలంగాణ కాంగ్రెస్‌లో కొత్త కమిటీలు కల్లోలం రేపాయి. ఇటీవల లీజ్ చేసిన లిస్ట్ లో తన జూనియర్ల కంటే తనకు తక్కువస్థానం కల్పించారని కొండా సురేఖ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ మేరకు టీపీసీసీ ఎగ్జిక్యూటివ్ కమిటీకి కొండా సురేఖ రాజీనామా చేశారు. ఇది తనను అవమానించ డమే అని పదవులు ముఖ్యం కాదు ఆత్మభిమానం

మిగతా... 2లో

## ఐటీ పరిశ్రమలో కొనసాగుతోన్న సంక్షోభం

- ఉద్యోగులకు షాక్ ఇవ్వబోతున్న ట్విట్టర్
- ఉద్యోగులకు ఉద్వాసనకు చర్యలు

న్యూఢిల్లీ,జనవరి21(ప్రజామంటలు): ఐటీ పరిశ్రమలో సంక్షోభం కొనసాగుతోంది. వరసగా టెక్ దిగ్గజాలు తమ ఉద్యోగులను తొలగిస్తూనే ఉన్నాయి ట్విట్టర్ తో ప్రారంభం అయిన ఈ లేఆఫ్స్ ట్రెండ్ మెటా, గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్ ఇలా అన్ని ప్రముఖ సంస్థల్లో కొసాగుతోంది.తాజాగా దేశీయ ఐటీ దిగ్గజం విప్రో కూడా ఫ్రెషర్లను తొలగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఆర్థికమాంద్యం భయాల నేపథ్యంలో కంపెనీలు తమ ఉద్యోగులను విడిచిపెడుతున్నాయి. ఖర్చులను తగ్గించుకునే పేరుతో ఉద్యోగులకు ఉద్వాసన పలుకుతున్నాయి. ఇదిలా ఉంటే మరోసారి ట్విట్టర్ ఉద్యోగులకు షాక్ ఇవ్వబోతున్నట్లు సమాచారం. ఇప్పటికే మొత్తం ఉద్యోగుల్లో 50 శాతం తొలగిస్తూ ట్విట్టర్ బాస్ ఎలాన్ మస్క్ నిర్ణయం తీసుకున్నాడు. ఇదిలా ఉంటే రాబోయే రోజుల్లో కూడా మరిన్ని ఉద్యోగుల కోతల ఉండే

మిగతా... 2లో

# గణతంత్ర వేడుకల అతిథిగా ఈజిప్ట్ అధ్యక్షుడు

**మొదటి పేజీ తరువాయి..**

దేశాల నుంచి.. అరబ్ దేశాల నుంచి వస్తున్న ఐదో చీఫ్ గెస్టుగా అద్బెల్ ఫతా నిలవనున్నారు. రిపబ్లిక్ డే పరేడ్‌లో ఈజిప్ట్ నుంచి వచ్చిన 180 మంది సభ్యులతో కూడిన బృందం కూడా పాల్గొననుంది. 75 ఏండ్ల భారత్ – ఈజిప్టు దౌత్య సంబంధాలకు గుర్తుగా పోస్టల్ స్టాంపును విడుదల చేయనున్నారు. ఇరు దేశాల మధ్య కుదిరిన పలు ఒప్పందాలపై నేతలు సంతకాలు చేసే అవకాశం ఉంది. రిపబ్లిక్ డే వేడుకలకు విదేశీ ప్రతనిధిని అతిథిగా ఆహ్వానించడం ఆనవాయితీగా వస్తోంది.

# కేరళ ప్రభుత్వం కీలక నిర్ణయం

## విద్యార్థినులకు రుతుక్రమ సెలవులు ప్రకటన

**కొచ్చిన్,జనవరి21(ప్రజామంటలు):** ఉన్నత విద్యాశాఖ పరిధిలోని అన్ని యూనివర్సిటీల్లో చదువుతున్న విద్యార్థినులకు రుతుక్రమ సెలవులు కల్పిస్తున్నట్లు కేరళ ప్రభుత్వం జనవరి16న ప్రకటించింది. దేశంలోనే తొలిసారిగా ఇలాంటి కీలక నిర్ణయం తీసుకున్నారు కేరళ సీఎం పినరయి విజయన్ . కొచ్చిన్ యూనివర్సిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ విద్యార్థులకు రుతుక్రమ సెలవులు అందించాలని కోరుతూ , డిపార్ట్‌మెంట్ పరిధిలోని



అన్ని రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో దీనిని అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఉన్నత విద్యాశాఖ మంత్రి ఆర్.బిందు తెలిపారు. దీని గురించి ఫేస్‌బుక్ పోస్ట్‌లో ఆయన మాట్లాడుతూ.. 'రుతుస్రావం సమయంలో విద్యార్థినులు ఎదుర్కొంటున్న మానసిక, శారీరక సమస్యలను పరిగణనలోకి తీసుకుని అన్ని యూనివర్సిటీల్లో రుతుక్రమ సెలవులు అమలు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటాం' అని తెలిపారు. కొచ్చిన్ యూనివర్సిటీ ఇటీవల తీసుకున్న నిర్ణయాన్ని అభినందిస్తూ.. కేరళలో తొలిసారిగా ఓ విద్యా కేంద్రం విద్యార్థులకు రుతుక్రమ సెలవులు ఇచ్చిందని తెలిపారు. ఉన్నత విద్యాశాఖ ఉత్తర్వుల ప్రకారం పురుషులకు 75% హాజరు ఉండగా విద్యార్థినులకు 73%కి తగ్గించారు. 18 ఏళ్లు పైబడిన విద్యార్థి నులందరూ 60 రోజుల ప్రెగ్నెన్సీ లీవ్‌ను పొందవచ్చని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఎం పినరయి విజయన్ ట్వీట్ చేస్తూ.. 'రుతుస్రావం సెలవుల నిర్ణయంతో కేరళ మరోసారి దేశానికి ఆదర్శంగా నిలిచింది. ప్రస్తుతం, ఈ నిర్ణయం లింగ న్యాయమైన సమాజాన్ని సాధించాలనే లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ ప్రభుత్వ నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది. దీనికి సంబంధించి గత వారంలోనే సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది . భారతదేశం అంతటా మహిళా విద్యార్థినులు, శ్రామిక మహిళలకు పీరియడ్ లీవ్‌లను ప్రవేశపెట్టాలనే డిమాండ్ ఉంది. కేరళ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వు యూనివర్సిటీలో పీహెచ్‌డీ చదువుతున్న వారితో సహా అందరు మహిళా విద్యార్థులకూ వర్తిస్తుంది. తక్షణమే అమల్లోకి వస్తుందని భావిస్తున్నారు.

# న్యూజిలాండ్ కొత్త ప్రధానిగా క్రిస్ హిప్‌కిన్స్

## జెసిండా స్థానంలో ఎన్నికకు రంగం సిద్ధం

**ఆక్లాండ్,జనవరి21(ప్రజామంటలు):** న్యూజిలాండ్ కొత్త ప్రధానిగా ఆ దేశ విద్యాశాఖ మంత్రి క్రిస్ హిప్‌కిన్స్ ఎన్నిక కానున్నారు. జెసిండా అర్డెర్న్ స్థానంలో లేబర్ పార్టీ నుంచి క్రిస్ హిప్ కిన్స్ ఒక్కరే పోటీలో ఉండటంతో ఆయన ఎన్నిక దాదాపు ఖాయమైంది. ఆదివారం జరగనున్న సమావేశంలో లేబర్ పార్టీ ఎంపీలు క్రిస్ హిప్ కిన్స్ ను అధికారికంగా ఎన్నుకుంటారు. ఈ సమావేశంలో క్రిస్ హిప్ కిన్స్ కు




పార్టీ సభ్యుల మద్దతు లభిస్తే న్యూజిలాండ్ 41వ ప్రధానిగా బాధ్యతలు స్వీకరిస్తారు. క్రిస్ హిప్‌కిన్స్ ప్రస్తుతం పోలీసు, విద్య, ప్రజా సేవల శాఖ మంత్రిగా ఉన్నారు. క్రిస్ హిప్‌కిన్స్ మొదటిసారిగా 2008లో పార్లమెంటుకు ఎన్నికయ్యారు. 2020 నవంబర్ లో కొవిడ్ నిరోధక శాఖ మంత్రిగా పనిచేశారు. కరోనా కట్టడిలో హిప్ కిన్స్ కీలక పాత్ర పోషించి గుర్తింపు పొందారు. న్యూజిలాండ్ ప్రధాని పదవి నుంచి తప్పుకుంటున్నట్లు ఇటీవల జెసిండా ప్రకటించారు. ఫిబ్రవరి మొదటి వారంలో ప్రధాని పదవి నుంచి తప్పుకుంటున్నట్లు అధికార లేబర్ పార్టీ సమావేశంలో ఆమె ప్రకటించారు. ఈ నెల 22న లేబర్ పార్టీ తదుపరి నాయకుడి ఎన్నిక ఉంటుందని చెప్పారు. 2023 అక్టోబర్ 14న సాధారణ ఎన్నికలు జరుగుతాయన్నారు. ఈ ఎన్నికల్లో లేబర్ పార్టీ తప్పక గెలుస్తుందని ఆడర్గ్న్ ధీమా వ్యక్తం చేశారు.

# ఈ నెల 27న ప్రధాని పరీక్షా పే చర్చ

**మొదటి పేజీ తరువాయి..**

ఇప్పటికే ఈ కార్యక్రమాన్ని విద్యార్థుల్లోకి తీసుకెళ్లేందుకు వందలాది పాఠశాలల్లో వివిధ రకాల పోటీలు నిర్వహించింది. ప్రధాని మోదీ రాసిన 'ఎగ్జామ్ వారియర్స్' పుస్తకాలను పంపిణీ చేసింది. పరీక్షా పే చర్చా 2023కి ముందు ప్రధాని నరేంద్ర మోదీ తన "ఎగ్జామ్ వారియర్స్" పుస్తకాన్ని విద్యార్థుల కోసం కొత్త మంత్రాలతో నవీకరించారు. ఈ పుస్తకం ఇప్పుడు విడుదల చేయబడింది. 13 భారతీయ భాషలలో అందుబాటులో ఉంది. వివిధ రాష్ట్రాల గవర్నర్లు తమ తమ రాష్ట్రాల్లో పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఎగ్జామ్ వారియర్స్ అనేది పరీక్షా మంత్రాలు, బోర్డు పరీక్షలకు చేరుకుంటున్న విద్యార్థుల కోసం ఒత్తిడి నిర్వహణ చిట్కాలతో నిండిన పుస్తకం. మోడీ పుస్తకం తాజా ఎడిషన్ 13 భాషలలో అందుబాటులో ఉంది.ధాని నరేంద్రమోదీపై బీబీసీ డాక్యుమెంటరీ దేశంతో పాటు బ్రిటన్ లో కూడా తీవ్ర ప్రకంపనలు రేపుతోంది. 2002లో గుజరాత్ లో జరిగిన అల్లర్లో అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న నరేంద్ర మోదీ ప్రమేయం ఉందంటూ.. బీబీసీ "ఇండియా: ది మోదీ క్వశ్చన్"అనే పేరుతో రెండు భాగాల సిరీస్ రూపొందించింది. దీనిపై కేంద్ర ప్రభుత్వం చాలా ఆగ్రహంగా ఉంది.

దీన్ని వలసవాద మనస్తత్వంగా, తప్పుడు ప్రచారంగా భారత విదేశాంగ శాఖ విమర్శించింది. దీనిపై బ్రిటన్ పార్లమెంట్ లో కూడా చర్చ జరిగింది. పాక్ మూలాలు ఉన్న ఎంపీ హుస్సేన్ గుజరాత్ అల్లర్లకు మోదీనే బాధ్యుడని నిందిచాడు. అయితే దీన్ని యూకే ప్రధాని రిషి సునాక్ తీవ్రంగా తప్పుపట్టారు. వ్యక్తిగతంగా ప్రతిష్ట దిగజార్చేలా మాట్లాడకూడదని సూచించాడు. .

# ఎస్ఎస్‌సీలో రిక్రూట్‌మెంట్

**మొదటి పేజీ తరువాయి..**

కమిషన్(ఎస్ఎస్ సీ) పరీక్ష మరో 13 ప్రాంతీయ భాషల్లో నిర్వహించనున్నట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. దీనిని మల్టీ–టాస్కింగ్ (నాన్ టెక్నికల్) స్టాఫ్ ఎగ్జామ్ (ఎమ్టీఎస్)– 2022 పరీక్షలో అమలు చేయనున్నట్లు వెల్లడించింది. ఇప్పటి వరకు ఈ పరీక్ష కేవలం హిందీ, ఆంగ్లంలో నిర్వహిస్తున్నారు. దీంతో దక్షిణ భారతదేశంలోని నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యేవారు. వీటిపై ప్రభుత్వానికి తమిళనాడు, కర్ణాటక నుంచి కూడా కొన్ని రోజుల క్రితం విజ్ఞప్తులు చేశారు. ఇప్పటికే ఐబీపీఎస్ రూరల్ రీజియన్ బ్యాంక్ ఉద్యోగాలకు ప్రాంతీయ భాషలో పరీక్షలను నిర్వహిస్తోంది. తాజాగా నిరుద్యోగుల నుంచి వచ్చిన డిమాండ్‌తో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర సిబ్బంది, ప్రజాఫిర్యాదులు, పింఛన్ల శాఖ సహాయ మంత్రి జితేంద్ర సింగ్ వెల్లడించారు.

"భాష కారణంగా ఎవరూ అవకాశాలు కోల్పోవ ద్దన్న ప్రధాని మోదీ ఆకాంక్ష మేరకు హిందీ, ఆంగ్లంతో పాటు ఉర్దూ, తమిళ్, మలయాళం, తెలుగు, కన్నడ, అస్సామీ, బెంగాలీ, గుజరాతీ, కొంకణి, మణిపురి, మరాఠీ, ఒడియా, పంజాబీ భాషల్లోనూ ఎస్ఎస్సీ పరీక్షలు నిర్వహించనున్నాం. రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్లో ఉన్న మిగతా భాషలనూ పరీక్షలో క్రమంగా చేర్చుతాం" అని ఆయన అన్నారు. అంటే ఇక నుంచి స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ద్వారా నిర్వహించే పరీక్షలను తెలుగులో కూడా నిర్వహించనున్నారు. ఈ నోటిఫికేషన్ కు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే.. మల్టీ–టాస్కింగ్ (నాన్–టెక్నికల్) స్టాఫ్ (MTS)- 10,880, హవల్దార్ (CBIC & CBN) –529 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. హిందీ, ఇంగ్లీష్ తో పాటు.. మరో 13 ప్రాంతీయ భాషలో కూడా ఈ పరీక్ష నిర్వహించనున్నట్లు నోటిఫికేషన్లో పేర్కొన్నారు.

అభ్యర్థులు తప్పనిసరిగా పదోతరగతి ఉత్తీర్ణులై ఉండాలి. లేదా గుర్తింపు పొందిన బోర్డు నుంచి కటాఫ్ తేదీ ఫిబ్రవరి 17, 2023 కంటే ముందుగా పదికి సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలి. CBN (రెవెన్యూ శాఖ)లో MTS, హవల్దార్ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయసు జనవరి 1 2023 నాటికి 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి. CBIC (రెవెన్యూ శాఖ)లో హవల్దార్, కొన్ని MTS పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలంటే అభ్యర్థి వయసు జనవరి 1, 2023 నాటికి 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి. రిజర్వేషన్ అభ్యర్థులకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది. అంటే ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 5 ఏళ్లు, ఓబీసీ అభ్యర్థులకు మూడేళ్ల వయోపరిమితి సడలింపు ఉంటుంది.అన్ రిజ్వర్డ్, బీసీ అభ్యర్థులు రూ.100 ఫీజు చెల్లించాలి. ఇక ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూడీ, ఈఎస్ఎం, మహిళా అభ్యర్థులకు ఫీజు మినహాయింపు ఇచ్చారు. వీరు ఎలాంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం ఉండదు.

# 13న తెలంగాణకు మోడీ

**మొదటి పేజీ తరువాయి..**

మోదీ పాల్గొని ప్రసంగించనున్నారు. వాస్తవానికి సికింద్రాబాద్–విశాఖ వందేభారత్ ట్రయిన్ ను ప్రారంభించడానికి ఈ నెల 19నే మోడీ తెలంగాణలో పర్యటించాల్సింది. కానీ అనివార్య కారణాలవల్ల పర్యటన రద్దు అయ్యింది. దీంతో అనుకున్న టైం కంటే ముందే ఈ నెల 15న సికింద్రాబాద్– వైజాగ్ వందేభారత్ ట్రయిన్‌ను మోడీ వర్చువల్ గా ప్రారంభించారు. దీంతో ఇపుడు మోడీ టూర్ ఖరారయ్యింది. అప్పుడు వాయిదా పడ్డ మోదీ టూర్‌ను వచ్చే నెలకు రీ షెడ్యూల్ చేశారు. తెలంగాణలో ఎన్నికలకు సమయం దగ్గర పడటం, ముందస్తు ఎన్నికలు వచ్చే అవకాశముందనే ప్రచారం నేపథ్యంలో మోదీ తెలంగాణ పర్యటన ప్రాధాన్యతను సంతరించుకుంది. తెలంగాణపై బీజేపీ ప్రత్యేక దృష్టి పెట్టడం, వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేందుకు తీవ్రంగా శ్రమిస్తున్న క్రమంలో.. జాతీయ నేతలు రాష్ట్రానికి వస్తున్నారు. ఈ నెలలో అమిత్ షా రానుడంగా.. వచ్చే నెలలో మోదీ వస్తున్నారు. పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే బహిరంగ సభలో మోదీ ఏం మాట్లాడతారనేది హాట్‌టాపిక్‌గా మారింది. సీఎం కేసీఆర్ టార్గెట్‌గా విమర్శలు చేస్తారా..? కేంద్ర ప్రభుత్వంపై కేసీఆర్ చేసే ఆరోపణలకు సమాధానం చెబుతారా? అనేది చర్చనీయాంశంగా మారింది. గతంలో పలుమార్లు తెలంగాణ పర్యటనకు వచ్చిన సమయంలో సీఎం కేసీఆర్‌పై మోదీ విరుచుకుపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వ వైఫల్యాలను గట్టిగా ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందంటూ కార్యకర్తలకు భరోసా కల్పించే ప్రయత్నం చేశారు. తెలంగాణలోని బీజేపీ కార్యకర్తలు బాగా పనిచేస్తున్నారంటూ మోదీ అనేకసార్లు ప్రశంసించారు. ఇలాగే పార్టీ కోసం కష్టపడి పనిచేయాలని, పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేలా కృషి చేయాలన్నారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్‌ను కూడా మోదీ పొగిడారు. గతంలో బీజేపీ జాతీయ కార్యకవర్గ సమావేశాలు హైదరాబాద్‌లో జరిగిన సమయంలో పరేడ్ గ్రౌండ్స్‌లో బీజేపీ భారీ బహిరంగ సభ నిర్వహించింది. ఈ సభలో మోదీ పాల్గొని ప్రసంగించగా.. కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి గురించే మాట్లాడారు. కేసీఆర్‌పై అప్పట్లో ఎలాంటి విమర్శలు మోదీ చేయలేదు. తాజాగా మోడీ పర్యటన ఖరారు కావడంతో ఇక బిజెపి నేతలు సభను విజయవంతం చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేయనున్నారు. ఖమ్మంలో బిఆర్ఎస్ సభను మించి నిర్వహించే అవకాశాలు ఉన్నాయి. ఈ మేరకు బహిరంగ సభకు రాష్ట్ర బీజేపీ నేతలు ఏర్పాట్లు చేయనున్నారు. బీజేపీ నేతలు, కార్యకర్తలు ఈ బహిరంగ సభలో భారీగా పాల్గొననున్నారు.

# ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్

**మొదటి పేజీ తరువాయి...**

సమావేశాలకు సహ–అధ్యక్షునిగా ఉండే అదనపు బాధ్యతను నిర్వర్తిస్తున్నారు. తుహిన్ కాంత పాండే డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ పబ్లిక్ అసెట్ మేనేజ్‌మెంట్ లో సెక్రటరీగా ఉన్నారు. ఆయన పదవీ కాలంలో ఎయిర్ ఇండియా అమ్మకం సహా ప్రభుత్వ ఆస్తుల డిజిన్వెస్ట్‌మెంట్‌ను పర్యవేక్షించే బాధ్యత వహించారు. టీవీ.సోమనాథన్ ఆర్థిక కార్యదర్శి. ఆయన తమిళనాడు కేడర్‌కు చెందిన 1987–బ్యాచ్ ఐఏఎస్ అధికారి. ఆర్థిక శాస్త్రంలో డాక్టరేట్ చేసిన సోమనాథన్ క్వాలిఫైడ్ చార్టర్డ్ అకౌంటెంట్, కాస్ట్ అకౌంటెంట్, కంపెనీ సెక్రటరీ. తిన్ గుప్తా 1986 బ్యాచ్‌కి చెందిన ఇండియన్ రెవిన్యూ సర్వీస్ ఆఫీసర్. నితిన్ ప్రస్తుతం సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ ట్యాక్సెస్ ఛైర్మన్‌గా ఉన్నారు. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ ట్యాక్సెస్ ఇన్‌కమ్ ట్యాక్స్ శాఖను పర్యవేక్షించే ఒక అడ్మినిస్ట్రేటివ్ బాడీ. గుప్తా సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ ట్యాక్సెస్ ఇన్వెస్టిగేషన్ విభాగంలో సభ్యునిగా కూడా పనిచేస్తున్నారు. వి.అనంత నాగేశ్వరన్ ఇటీవల 2022–23 బడ్జెట్‌ను సమర్పించడానికి కొద్ది రోజుల ముందు ప్రధాన ఆర్థిక సలహాదారుగా నియమితులయ్యారు. నాగేశ్వరన్ జనవరి 31న పార్లమెంటుకు సమర్పించే 2022–23 ఆర్థిక సర్వే ముసాయిదాను పర్యవేక్షిస్తారు. ఈ అధికారి యూనివర్శిటీ ఆఫ్ మసాచుసెట్స్ అమ్హెర్స్ట్ లో ఫైనాన్స్‌లో Ph.D. చేశారు. అహ్మదాబాద్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ సంజయ్ మల్హోత్రా రాజస్థాన్ రాష్ట్రంలోని 1990–బ్యాచ్‌కి చెందిన ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ అధికారి. ఇటీవలే ఆయన ఫైనాన్షియల్ సర్వీసెస్ డిపార్ట్‌మెంట్ నుంచి రెవెన్యూ శాఖలో కొత్త ఉద్యోగానికి బదిలీ అయ్యారు. ఈ కొత్త ఉద్యోగంలో అతను రెవెన్యూ ఎక్స్‌పెక్టేషన్స్ మేనేజ్ చేయాల్సి ఉంటుంది. GSTకి సంబంధించిన కంపెన్సేషన్ కూడా బ్యాలెన్స్ చేయాల్సిన బాధ్యత అతనిపై ఉంటుంది. వివేక్ జోహ్రీ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇన్‌డైరెక్ట్ టాక్సెస్ & కస్టమ్స్‌కి అధిపతిగా పనిచేస్తున్నారు. ఆయన 1985 బ్యాచ్‌కి చెందిన ఇండియన్ రెవెన్యూ సర్వీస్ (కస్టమ్స్ & ఇన్‌డైరెక్ట్ టాక్సెస్) అధికారి. ఇన్‌డైరెక్ట్ టాక్సెస్ నిర్వహణకు, ముఖ్యంగా పాలసీ మేకింగ్‌కు సంబంధించిన అనేక పదవులను నిర్వహించారు. డాక్టర్ వివేక్ జోషి ప్రస్తుతం ఆర్థిక మంత్రిత్వ శాఖలోని ఫైనాన్షియల్ సర్వీసెస్ విభాగంలో సెక్రటరీగా పని చేస్తున్నారు. బ్యాంకింగ్ రంగం, ప్రభుత్వ రంగ బ్యాంకులు, బీమా రంగం, ఆర్థిక సంస్థలు, ఆర్థిక చేరికలు, పెన్షన్ సంస్కరణలకు సంబంధించిన విధానాలు, పథకాలు, చట్టాలకు ఆయన బాధ్యత వహిస్తారు. జోషి 1989లో ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్‌లో చేరారు. అతను B.E కంప్లీట్ చేశాక ఎకనామిక్స్‌లో పీహెచ్‌డీ పూర్తి చేశారు.

# గడపగడపకూ పాదయాత్ర..

**మొదటి పేజీ తరువాయి..**

హాథ్ జోడో యాత్ర కొనసాగుతుందని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రియాంక లేదా సోనియాగాంధీ ఒక రోజు యాత్రలో పాల్గొనేలా సమావేశంలో తీర్మానించినట్టు చెప్పారు. ఈనెల 26న భద్రాచలం నుంచి లాంఛనంగా యాత్రను ప్రారంభించనున్నట్టు



వివరించారు. ఠాక్రే సమావేశానికి 3 సార్లు రానివారి నుంచి వివరణ తీసుకుంటామని, కీలక సమావేశానికి హాజరుకాని వారిని పార్టీ నుంచి తొలగించేలా చర్యలు తీసుకుంటామన్నారు. సీనియర్ నేత నాగం జనార్ధన్‌రెడ్డిపై అధికార పార్టీ నేతలు అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆరోపించారు. అక్రమ కేసులపై డీజీపీకి ఫిర్యాదు చేశామని వెల్లడించారు. నాగర్ కర్నూల్‌లో దళిత, గిరిజన ఆత్మగౌరవ సభ నిర్వహిస్తామని రేవంత్‌రెడ్డి తెలిపారు.

# ఐటీ పరిశ్రమలో కొనసాగుతోన్న సంక్షోభం

**మొదటి పేజీ తరువాయి..**

అవకాశం ఉందని బిజినెస్ ఇన్‌సైడర్ నివేదించింది. ట్విట్టర్ అడ్వర్టైజ్మెంట్, ట్రస్ట్, సెక్యూరిటీ, మానిటైజేషన్ డిపార్టుమెంట్ల నుంచి వందలాది మందిని తొలగించింది. అమెరికాలో ఉద్యోగుల తొలగింపు ప్రారంభం అవ్వగా.. గత వారం సింగపూర్, ఆస్ట్రేలియా దేశాల్లో తొలగింపులు జరిగాయి.తాజాగా తన ప్రొడక్ట్ ఆర్గనైజేషన్ నుంచి 50 మందిని తొలగించాలని ట్విట్టర్ అనుకుంటోంది. యూఎస్‌ఏలో అనేక అంతర్జాతీయ కార్యాలయాలు, చిన్న కార్యాలయాలను మూసేయాలని యోచిస్తున్నట్లు ట్విట్టర్ భావిస్తుందని ఉద్యోగులు అనుకుంటున్నారు. ఇదే జరిగితే ట్విట్టర్ లో ఉద్యోగుల సంఖ్య కేవలం 2000 మాత్రమే పరిమితం అయ్యే అవకాశం ఉంది. దీన్ని బట్టి చూస్తే ట్విట్టర్ లో మొత్తం 75 శాతం మందిని మస్క్ తొలగించినట్లు అవుతుంది. మస్క్ ట్విట్టర్ టేకోవర్ ముందు ఆ సంస్థలో 7000కు పైగా ఉద్యోగులు ఉండే వారు తొలిరౌండ్ లో 50 శాతం మందిని తొలగించాడు. ఇప్పుడు రెండో రౌండ్ కు సిద్ధం అవుతున్నాడు.

## కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని పార్టీ నుంచి

# సస్పెండ్ చేయాలి

**మొదటి పేజీ తరువాయి..**

ముఖ్యం అని కొండా సురేఖ తెలిపారు. తాను కాంగ్రెస్ కార్యకర్తగానే కొనసాగుతానని ఆమె స్పష్టం చేశారు. ఈ మేరకు టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి కి కు బహిరంగ లేఖ రాశారు. కొత్త కమిటీలో వరంగల్ నేతల పేర్లు లేకపోవడం బాధ కలిగించిందని కొండా సురేఖ అన్నారు. కాగా ఇటీవల టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి కొండా సురేఖ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీకి రేవంత్ రెడ్డి లాంటి నాయకుడు కావాలి. పీసీసీ పీఠంపై ఎవరున్నారనేది చూడాలి కానీ అతను ఏ పార్టీ నుంచి వచ్చారనేది చూడాల్సిన అవసరం లేదన్నారు. గతంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి టీపీసీసీ గా ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీకి తీరని అన్యాయం జరిగింది. ఆయన హయాంలోనే కాంగ్రెస్ దిగజారుతూ వచ్చిందన్నారు. ఇప్పుడు కోమటిరెడ్డిపై వ్యాఖ్యలు దుమారం రేపే అవకాశాలు ఉన్నాయి.

# బడ్జెట్‌పై కసరత్తు

**మొదటి పేజీ తరువాయి..**

కోట్లు కేటాయించనున్నట్లు సమాచారం.ఆ కేటాయించిన నిధుల్లో రూ.16 వేల కోట్లు కేవలం కాళేశ్వరం ప్రాజెక్టుకు వినియోగించనున్నట్లు తెలుస్తోంది. ఫిబ్రవరి 3 లేదా 5వ తేదీ నుంచి బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యే అవకాశం ఉంది. 2023–24 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర బడ్జెట్ రూ.2.85 లక్షల కోట్ల నుంచి రూ.3 లక్షల కోట్ల వరకు ఉండొచ్చని ఆర్థిక వర్గాలు అంచనా వేస్తున్నట్టు సమాచారం. ఈ ఏడాది ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఓ కొలిక్కివచ్చిన ప్రాజెక్టులను పూర్తి చేయడమే లక్ష్యంగా, నిధులు కేటాయించడంతోపాటు కాళేశ్వరం సహా వివిధ ప్రాజెక్టులకు తీసుకున్న రుణాలకు అసలు, వడ్డీ తిరిగి చెల్లించేందుకు అవసరమైన నిధులనూ బడ్జెట్‌లో కేటాయించనున్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి రాష్ట్ర బడ్జెట్‌ను మార్చి మొదటివారంలో ప్రవేశపెడుతుంటారు. అయితే సీఎం కేసీఆర్ కొన్ని నెలలుగా జాతీయ రాజకీయాలపై సీరియస్‌గా దృష్టిపెట్టిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బడ్జెట్‌ను ముందే ప్రవేశపెట్టాలని యోచిస్తున్నట్లు సమాచారం.

# ఉపాధ్యాయ దంపతుల ఆందోళన ఉద్రిక్తం



మొదటి పేజీ తరువాయి..

అరెస్టు చేశారు. ఒక్కసారిగా ఆర్టీసీ బస్సులలో వచ్చిన ఉపాధ్యాయ దంపతులు.. పిల్లలతో సహా కమిషనర్ కార్యాలయం వద్ద రోడ్డుపై బైఠాయించి రాష్ట్ర ప్రభుత్వానికి, అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో పాటు పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ఉపాధ్యాయ దంపతులను పోలీసులు బలవంతంగా అరెస్టు చేశారు. ఈ క్రమంలో వారి వెంట చిన్నారులు విలపించారు. మరో పక్క కొంత మంది పోలీసులు చిన్నారులను చేరదీసుకొని.. వారి తల్లిదండ్రులను ఈడ్చుకుంటూ వాహనాల్లో తరలించారు. దాదాపు గంట పాటు అరెస్టుల పరంపర కొనసాగడంతో.. కొందరు ఉపాధ్యాయులు, పోలీసులకు స్వల్ప గాయాలయ్యాయి. 19 జిల్లాల్లో బదిలీలకు అనుమతించిన ప్రభుత్వం మరో 13 జిల్లాల్లో ఆపేయడం అన్యాయమా? అని ఉపాధ్యాయ దంపతులు ప్రశ్నించారు. వేర్వేరు ప్రాంతాల్లో విధులు నిర్వహించడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. జీవో 317 ద్వారా ప్రభుత్వం తమకు తీవ్ర అన్యాయం చేసిందని ఆరోపించారు. సీఎం కేసీఆర్ తక్షణమే జోక్యం చేసుకుని తమ సమస్యలు పరిష్కరించాలని, లేని పక్షంలో పోరాటాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. సంవత్సరకాలంగా 13 జిల్లాల్లో ఉపాధ్యాయ దంపతుల బదిలీల కోసం ఎదురు చూస్తున్న స్పౌజ్ ఉపాధ్యాయులు ఇవాళ డీఎస్సీ కార్యాలయం ముందు మౌన దీక్షకు దిగారు. వందలాదిగా తరలివచ్చిన ఉపాధ్యాయులు.. మౌనంగా తమ ఆవేదనను ప్రభుత్వానికి వివరించే ప్రయత్నం చేశారు. గడిచిన సంవత్సరంగా పెండింగ్లో ఉన్న తమ సమస్యను వెంటనే పరిష్కరించాలని, ప్రతిస్పౌస్ బాధితుడికి న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. దంపతుల బదిలీలను బ్లాక్ చేసిన 13 జిల్లాల్లో 2100 మంది బాధితులు ఉండగా, అందులో 615 మందికి మాత్రమే స్పౌజ్ బదిలీలు జరుగుతున్నాయని, అది కూడా కేవలం కొద్ది మంది స్కూల్ అసిస్టెంట్లకు మాత్రమే అనుమతించి. ఎస్జిటి, పండిట్, పీఈటి ఇతర ఉపాధ్యాయ దంపతుల బదిలీలు జరగడంలేదని విస్తృత ప్రచారం జరుగుతుంది. అసలు ఏం జరుగుతుందో అర్థం కాక ఉపాధ్యాయ సంఘాల నాయకుల నుండి సరైన సమాధానం దొరకక ఆందోళనతో ఉపాధ్యాయ దంపతులు డీఎస్సీ కార్యాలయం ముందు మౌన దీక్ష చేపట్టారు. హైదరాబాద్ లక్డికపుల్ లోని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం ముందు మౌన దీక్షకు ఉపాధ్యాయ స్పోస్ ఫోరమ్ పిలుపు నిచ్చింది. ఈనేపథ్యంలో.. హైదరాబాద్ లకుడికపూల్ లోని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం ముందు 13 జిల్లాల్లో బదిలీల కోసం ఆందోళన చేపట్టారు. దీంతో టీచర్లు వారిపిల్లలు మౌన దీక్ష ఉద్రిక్తంగా మారింది. కమిషనర్ కార్యాలయం చేరుకుంటున్న ఉపాధ్యాయులను ఎక్కడికక్కడ ఉపాధ్యాయ దంపతులను అరెస్ట్ చేస్తున్న పోలీసులు. ఈ ఆందోళనలో చిన్నారులపై సైతం పోలీసులు దారుణంగా అరెస్ట్ చేయడంతో.. తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బ్లాక్ లో ఉంచిన 13 జిల్లాల్లో 1656 మందికి దంపతుల బదిలీలు నిర్వహించేందుకు ఫైలు సిద్ధమైందని సమాచారం ఉన్నప్పటికీ, 615 మందికి మాత్రమే చేయాలనుకోవడం బాధాకరమని ఉపాధ్యాయులు ఆవేదన చెందారు. 30% మందికే దంపతుల బదిలీలు చేపట్టి, పూర్తిగా అవకాశం ఉన్న క్యాడర్లను పక్కకు పెట్టడం స్పౌజ్ బదిలీల కోసం ఎదురుచూస్తున్న కుటుంబాలలో ఆవేదన మిగిలిందని ఉపాధ్యాయులు వాపోయారు. సంగారెడ్డి జిల్లాలో ఎస్జీటీ కేడర్ లో ముగ్గురు ఉపాధ్యాయులు మాత్రమే కౌజు బదిలీ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఆ జిల్లాలో 362 ఎస్ జి టి పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అంతేకాదు సూర్యాపేటలో 28 మంది ఎస్జీటీలలో బదిలీ కోసం అప్లై చేసుకోగా 252 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఖమ్మం జిల్లాలో కూడా 40 మంది ఎస్జీటీలు దంపతులు బదిలీల కోసం అర్జీ పెట్టుకోగా 341 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రభుత్వం నిర్వహించనున్న ప్రమోషన్ల ప్రక్రియ ద్వారా కూడా వందల సంఖ్యలో ఖాళీలు ఏర్పడనున్నాయి. ఒకటి రెండు క్యాడర్ల మినహా మిగిలిన అన్ని జిల్లాల్లోనూ స్పౌజ్ అప్పీళ్ళు అన్నిటినీ క్లియర్ చేసే అవకాశం ఉందని, ఉపాధ్యాయుల ఆవేదన చెందారు. సంవత్సరం క్రితం 19 జిల్లాలకు ఇచ్చి,13 జిల్లాలను బ్లాక్లో ఉంచి వివక్షకులు చూపారని, ప్రమోషన్లు బదిలీల సందర్భంగా తమకు పరిష్కారం దొరుకుతుందని ఆశించిన ఉపాధ్యాయ దంపతులకు తీరని ఆవేదన మిగిల్చుతున్నారని వాపోయారు. దంపతులు గడిచిన సంవత్సరం గా 13 జిల్లాల్లోని ఉపాధ్యాయ దంపతులు బదిలీల కోసం విద్యాశాఖ మంత్రి తో పాటు మంత్రులు, అధికారుల చుట్టూ తిరుగుతున్న. పిల్లాపాపలతో కుటుంబాలుగా జిల్లా కేంద్రాల్లో, హైదరాబాద్‌లో, శాంతియుత కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. నిరంతరాయంగా ఎన్ని ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ ఉపాధ్యాయ దంపతులు బదిలీల ప్రక్రియ మాత్రం జరగడం లేదు. ప్రమోషన్లలో బదిలీ నిర్వహిస్తున్న ఈ తరుణంలో సీఎం కేసీఆర్ మాత్రమే తమ సమస్యకు పరిష్కారం చూపగలరని, మౌన దీక్ష ద్వారా ఉపాధ్యాయులు చేస్తున్న ఈ విన్నపాన్ని సహృదయంతో స్వీకరించి వెంటనే 13 జిల్లాల ఉపాధ్యాయ దంపతులు అందరికీ బదిలీలు జరిపించాలని వేడుకున్నారు. రాష్ట్రపతి ఉత్తర్వులు 2018 ప్రకారం ఉపాధ్యాయులను జిల్లాల కేటాయింపు ప్రక్రియ 2021 డిసెంబర్లో జరిగింది. ఈ కేటాయింపులో భాగంగా భార్యాభర్తలైన ఉపాధ్యాయులను వారు కోరుకున్న జిల్లాల కేటాయించాలని ప్రభుత్వం మేము 1655 ప్రకారం స్పష్టంగా ఉంది. మేము 1655 ప్రకారం 19 జిల్లాల్లో ఉపాధ్యాయ దంపతులకు జరిపిన ప్రభుత్వం, మిగిలిన 13 జిల్లాలను బ్లాక్ లిస్టులో పెట్టింది. వందల కిలోమీటర్ల ప్రయాణం చేస్తూ, డ్యూటీలు చేస్తూ కష్టనష్టాలను పడుతున్న వారిలో 90 శాతం మంది మహిళా ఉపాధ్యాయులు ఉన్నారు. ఎక్కువ మందికి పది సంవత్సరాలు లోపు వయసున్న పిల్లలు ఉన్నారు. 25 సంవత్సరాల పైబడిన సర్వీసు ఉంది.

ఈ పరిస్థితి, బాధ్యతలు విద్యాబోధనపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. ప్రభుత్వం వారు పై విషయాలను పరిగణలు తీసుకుని వెంటనే 13 జిల్లాల్లో ఉపాధ్యాయ దంపతులకు బదిలీలు చేపట్టాలని ఉపాధ్యాయులు వేడుకుంటున్నారు.

## జిఎంపిఎస్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎస్ఐ డి. నరేష్ యాదవ్

**తరిగొప్పుల జనవరి 21 (ప్రజామంటలు):** గొర్రెల మేకల పెంపకందారుల సంఘం ( జిఎంపిఎస్) కమీటి ఆధ్వర్యంలో జిల్లా కమీటి క్యాలెండర్ ను ఎస్ఐ డి. నరేష్ యాదవ్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన అనంతరం వారు మాట్లాడుతూ




మండలంలోని గొర్రెల కాపరులు ప్రభుత్వం నుండి వచ్చేటువంటి సంక్షేమ పథకాలు స్వాధీనియోగం చేసుకోవాలని ఈ క్యాలెండర్ గొల్లకురుమల ఐక్యతకు ఎంతగానో ఉపయోగ పడుతుంది అన్నారు ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ మండల అధ్యక్షులు సుంకరి మల్లికార్జున, ఆవుల శ్రీనివాస్, సోలిపురం అంజయ్య, సుంకరి కిష్టయ్య, గొలుసుల రాజు, బుస రాజు, సుంకరి బాలయ్య, గాలి నాగరాజు, సొంటెక్క కనుకయ్య, సుంకరి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సంక్షేమానికి కట్టుబడిన ప్రభుత్వం


**జనగామ జనవరి 21 (ప్రజామంటలు):** ప్రోగ్రసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ రాష్ట్రం జనగామ జిల్లా శాఖ అధ్యక్షుడు కొల్ల మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి స్నుకల ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి నూతన సంవత్సర డైరీ ఆవిష్కరించారు. ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఉపాధ్యాయుల



సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, మన ఊరు మన బడి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి ప్రభుత్వ బడుల రూపు రేఖలను మారుస్తూ, మౌళిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, ఉపాధ్యాయుల కోరిక మేరకు బదిలీలు పదోన్నతుల షెడ్యూల్ ఈ రోజు విడుదల చేయనున్నారని, ప్రభుత్వ పాఠశాలల సర్వతోముఖాభివృద్ధికి అధిక ప్రాధాన్యతను ఇస్తు అనేక కార్యక్రమాలను చేపడుతున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను తల్లి దండ్రులు వినియోగించుకొని వారి ఆర్థిక భారాన్ని తగ్గించుకోవాలని కోరారు. సంఘ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తుందని అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి. సంతోష్ కుమార్, ఈ. సంతోష్ కుమార్, బుగ్గారపు శ్రీనువాసు జలీల్, రామవజ్జుల అనిల్, ప్రవీణ్, నర్సిహులు, సత్యనారాయణ, అంబటి అంజయ్య, వాన్డోతు బీకోజి, జిల్లా, రాష్ట్ర బాధ్యులు సీనియర్ సభ్యులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి బిఎల్ వర్మకు జనగామలో బిజెపి ఘన స్వాగతం

**జనగామ జనవరి 21 (ప్రజామంటలు):** కేంద్ర ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి బిఎల్ వర్మ హైద్రాబాద్ నుండి వరంగల్ వెళ్లు మార్గమధ్యం జనగామ జిల్లా కేంద్రంలో బిజెపి జనగామ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత రెడ్డి నాయకత్వంలో



ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. ఈ సందర్భంగా బిఎల్ వర్మ మాట్లాడుతూ.... తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమని, ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టి బిజెపి పార్టీని బలోపేతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు గాడిపల్లి ప్రేమలతా రెడ్డి, ఉడుగుల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి సౌడ రమేష్, శివరాజ్ యాదవ్, మున్సిపల్ కౌన్సిలర్ హరిచంద్రగుప్త, దళిత మూర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు మున్సిపల్ కౌన్సిలర్ బొట్ల శ్రీనివాస్, భువనగిరి పార్లమెంటు కో కన్వీనర్ కొంతం శ్రీనివాస్, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు మహిపాల్, పట్టణ ప్రధాన కార్యదర్శి సంపత్ జిల్లా ప్రచార కార్యదర్శి పెద్దోజు జగదీష్, కోట వినోద్, తోకల హరీష్, చంద్రం మధు తదితరులు పాల్గొన్నారు.



మెట్ పల్లి సబ్ జిల్లా కలెక్టర్ ఆఫీసులో ఆర్డీవో వినోద్ కుమార్ చేతుల మీదుగా ప్రజామంటలు తెలంగాణ జాతీయ దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మెట్ పల్లి, మల్లాపూర్ ప్రజామంటలు రిపోర్టర్ ఎస్పి రమణ, మల్లాపూర్ మీడియా రిపోర్టర్ జరుపుల రమేష్ నాయక్

## తెలంగాణపై కక్ష్య కట్టిన మోడీ విధానాలు మారాలి

**సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్ళపల్లి శ్రీనివాసరావు**

**జనగామ జనవరి 21 (ప్రజామంటలు):** తెలంగాణ ప్రజలపై కక్ష కట్టిన మోడీ విభజన సమయంలో ఇచ్చిన హామీలు బయ్యారం ఉక్కు పరిశ్రమ, కాజీపేట కోచ్ ఫాక్టరీ, గిరిజన విశ్వవిద్యాలయంలను బీజేపీ పాలిత రాష్ట్రాలకు తరలించడం చర్యలతో తెలంగాణ యువకులపై, ప్రజలపై కక్ష్య సాధింపు చర్యను వ్యతిరేకించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్ళపల్లి శ్రీనివాసరావు అన్నారు. సీపీఐ జనగామ జిల్లా సమితి సమావేశం మంగళంపల్లి జనార్ధన్ అధ్యక్షత జనగామలో జరిగిన సమావేశములో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ బీజేపీ మోడీ దేశాన్ని ప్రజలను దోచి, మరో వైపు 100 లక్షల కోట్లు అప్పుచేసి తన అన్యాయులైన ఆధాని, అంబానీ వంటి వారికి ధార పోస్తున్నారని, దేశములో పేదలను ఆర్థికంగా దివాళా తించి, మోసపు మాటలతో మభ్యపెడుతున్నారని అన్నారు. సంపన్నులకు పన్ను రాయితీలిచ్చి, మధ్యతరగతి ప్రజలపై అధిక పన్నుల భారం మోపుతున్నాడని ఫలితంగా దేశ సంపదను కొద్ది మంది వ్యక్తులకు ధారపోసిన చరిత్ర మోడిది అని ప్రజలు గుర్తించి తక్షణమే దేశాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. మతతత్వ లక్ష్యంతో దేశంలో అశాంతి కల్గిస్తు,హిందూ రాజ్య స్థాపన దిశగా భారత రాజ్యాంగాన్నే మార్చాలని, దుష్ట తలంపుతో ప్రజల మధ్య చిచ్చు పెట్టడాన్ని అందరూ వ్యతిరేకించాలని అన్నారు. స్వతంత్ర రాజ్యాంగ ప్రతిపత్తి కలిగిన సీబీఐ, ఈడి, ఈసి, ఆర్ బీఐ, వంటివాటిని తనను వ్యతిరేఖించే వారిపై ఉపయోగిస్తూ, తుదకు న్యాయవ్యవస్థలోకూడా జోక్యం చేసుకొని ఉపయోగించు కున్నారని మరోవైపు గవర్నర్ లను పావులుగా ప్రతిపక్షాలపై కక్ష్య సాధిస్తున్నారని, ఈ సమయంలో ప్రజలు ఏకమై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశములో జిల్లా కార్యదర్శి




సి.హెచ్. రాజారెడ్డి, అది సాయన్న, ఆకుల శ్రీనివాస్, సొప్పరి సోమయ్య, రావుల సధానందం, కావటి యాదగిరి, జువారి రమేష్, పాతురి ప్రశాంత్, పైసరాములు, చింతకింది అరుణ, గుర్రం మధు, జేడీ ఎల్లయ్య, కెమిది మల్లయ్య, బంటు పండు, బి. వెంకట్ రెడ్డి, చామకూర యాకుబ్, తోట రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహ స్వామి జాతర

**కోహెడ జనవరి 21 (ప్రజా మంటలు):** సిద్దిపేట జిల్లా కోహెడ మండలం, కూరెళ్ల గ్రామ శివారులోని రెండు కొండల నడుమ కొలువై ఉన్న శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి జాతర.. హొయలొలికించే పల్లె ప్రకృతి అందాల ఆనందహేళ.. తూరుపు నుండి పడమరకు గలగలా పారే మోగే తుమ్మెద చల్లటి నీటి సవ్వడుల నడుమ కేరింతలు కొడుతూ బుడుతలు ఆడే



జలకాలాటలు, గుమగుమలాడే పచ్చి చింతకాయల పులుసు, చిక్కుడు కాయ, వంకాయ, టమాటలతో వంటకాలు, మందు, మాంసాహారం లేని అతి పవిత్రమైన ఒక్కరోజు మాత్రమే జరిగే సింగరాయకొండలు జనసముద్రంతో నిండిపోయే జాతరను వీక్షించి హుస్నాబాద్ నియోజకవర్గ కోహెడ మండల సింగరయ్య జాతరలో స్థానిక బిజెపి నాయకులతో కలిసి శ్రీ ప్రతాపరుద్ర సింగరయ్య లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో పాడి పంటలతో సుఖ సంతోషంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ హౌస్ ఫెడ్ చైర్మన్ హుస్నాబాద్ నియోజకవర్గ బిజెపి నాయకులు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి మాట్లాడుతూ%ా%. మంత్రి హరీష్ రావు స్థానిక ఎమ్మెల్యే సతీష్ బాబు క్షేత్ర స్థాయి అభివృద్ధి కొరకు ఇచ్చిన హామీ



మేరకు ప్రాంతాన్ని పర్యటక కేంద్రంతో పాటు కోటి రూపాయల నిధులు మంజూరు చేసి విడుదల చేయకపోవడంపై మండిపడ్డారు. వచ్చే సంవత్సరం నాటికి పాలకులలో మార్పు రాణి ఎడల భారతీయ జనతా పార్టీ పక్షాన గుట్ట కింద నుంచి దేవాలయానికి చేరుకోవడానికి మెట్ల సౌకర్యం ఏర్పాటు చేస్తాం అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అక్కు శ్రీనివాస్ గాజుల వెంకన్న, సంతోష్, బైరి శ్రీనివాస్, రాహుల్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## రైతు పక్షపాతి ప్రభుత్వం బిఆర్ఎస్

**- ఎమ్మెల్యే డా. సంజయ్**

**జగిత్యాలజనవరి 21 (ప్రజామంటలు):** రైతు పక్షపాతి ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. శనివారం ఎమ్మెల్యే క్వార్టర్స్ లో జగిత్యాల పట్టణ మాస్టర్ ప్లాన్ లో పరిసర గ్రామాలను పట్టణంలోని మాస్టర్ ప్లాన్ లో అనుసంధానం చేయకుండా రైతుల అభ్యర్థన మేరకు మాస్టర్ ప్లాన్ డ్రాఫ్ట్ను రద్దు చేయాలని జగిత్యాల పురపాలక సంఘం ఏకగ్రీవ తీర్మానం చేయడం పట్ల జగిత్యాల రూరల్ మండల నర్సింగాపూర్ గ్రామ ప్రజలు, రైతులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే ను కలిసి ధన్యవాదాలు తెలియజేయగా స్పందించారు. మిషన్ కాకతీయ, కాళేశ్వరం ప్రాజెక్ట్, హరిత హరం ద్వారా రాష్ట్రంలో భూగర్భ జలాలు పెరిగాయని అన్నారు. గతంలో జగిత్యాల నియోజకవర్గంలో 24 వేల ఎకరాల్లో పంట సాగు చేస్తే నేడు 63 వేల ఎకరాల్లో పంట సాగు పెరింగింది అని రైతులు గుర్తించాలని అన్నారు. నేడు రాష్ట్రంలో రైతు జీవన విధానంలో మార్పులు ముఖ్యమంత్రి నిర్ణయాలే కారణం అని అన్నారు. జగిత్యాలను జిల్లా గా చేసిన తర్వాత పరిసర గ్రామాలను మున్సిపల్ లో కలపలేదని, వారి పరిపాలనకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందికి అవకాశం కలిగించలేదు అని, శివారు సర్వే నంబర్ లు మాత్రమే మున్సిపల్ లో కలపడం జరిగింది అని అన్నారు. మోతే గ్రామానికి నూతన గ్రామ పంచాయతీ మంజూరు చేశామని అన్నారు. అన్ని గ్రామాల



అభివృద్ధికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని, రైతులు,ప్రజల పక్షాన ఉండే ప్రభుత్వం అని, తెలంగాణ ప్రజల చిరకాల కోరిక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ముఖ్యమంత్రి ప్రజల పక్షాన ఉంటారని, ప్రజలు కోరకున్నా అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని అన్నారు. ప్రతిపక్ష నాయకులు రాజకీయాలు చేస్తున్నారని వారి వలలో పడవద్దు అని అన్నారు. మాస్టర్ ప్లాన్ అమలుకు మున్సిపల్ తీర్మానం అవశ్యకం అని మాస్టర్ ప్లాన్ ముసాయిదా రద్దు తీర్మానం చేశామని అన్నారు. పది రోజుల క్రితమే మాస్టర్ ప్లాన్ ముసాయిదా రద్దు చేస్తామని ప్రెస్ నోట్ విడుదల చేశామని ప్రతిపక్ష నాయకుల వల్లనే గందరగోళం ఏర్పడ్డది అని అన్నారు.

## జనగామ అర్బన్, రూరల్ మండలాల ఏర్పాటుకు సహకారం అందిస్తా

**ఎం.పి.పి. మేకల కళింగ రాజు**

**జనగామ జనవరి 21 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంగా ఏర్పాటు అయిన తరువాత జనగామ మండలంలో రోజురోజుకీ జనాభా పెరుగుతుండటంతో ప్రజలు, అధికారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని జెఎసి కన్వీనర్ మంగళంపల్లి రాజు అన్నారు. జనగామ జిల్లా జెఎసి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... చాలా నెలలుగా ప్రత్యేక మండలం (జనగామ అర్బన్, జనగామ రూరల్) ఏర్పాటు చేయాలని గతంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ని,ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ని కలిసి వినతపత్రం కూడా ఇచ్చామని, ఇప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని అన్నారు.ఎర్రబెల్లి సూచన మేరకు జనగామ మండల పరిషత్ తీర్మానం కొరకు జనగామ ఎం.పి.పి. మేకల కళింగ రాజు ని కలిసి వినిపత్రం అందజేయగా మేకల కళింగ రాజు మాట్లాడుతూ జనగామ మండలంలో పెరుగుతున్న జనాభా దృష్ట్యా రెండు మండలాల ఏర్పాటు అవశ్యకత ఉందని, పూర్తి మద్దతు ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెఎసి



నాయకులు తుంగ కౌశిక్, కొండ్రా ప్రవీణ్, వెంపటి అజయ్, అనిల్ చౌహాన్, సతీష్ తదితరుల పాల్గొన్నారు.

## జంక్షన్ల వద్ద ట్రాఫిక్ ఉల్లంఘన, చీటింగ్ కేసు నమోదు

**ఎల్కతుర్తి జనవరి 21 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి ఎస్సై వాహనాల తనిఖీ నిర్వహించి, ఎల్కతుర్తి బస్టాండ్ జంక్షన్ వద్ద ట్రాఫిక్ ఉల్లంఘనల



ఇ చలాన్ల నుండి తప్పించుకోవడానికి మరియు పోలీసులను మోసం చేయడానికి టూ వీలర్ వాహనాన్ని అకస్మాత్తుగా మరియు నిర్లక్ష్యంగా నడుపుతున్న వ్యక్తిని, ద్విచక్ర వాహనాన్ని అదుపులోకి తీసుకున్నారు. వాహనాల రైడర్లు, యజమానులపై చట్టప్రకారం అవసరమైన చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి రైడర్ల వివరాలు తీసుకొని, వాహనాలను కేసు నమోదు చేశారు.

## కంటి వెలుగు పరీక్ష శిబిరాన్ని పర్యవేక్షించిన, డాక్టర్ పి శ్రీధర్

**ఇబ్రహీంపట్నం జనవరి 21 (ప్రజామంటలు):** ఇబ్రహీంపట్నం మండలంలోని ఫకీర్ కొండాపూర్ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా.పి.శ్రీధర్ మరియు డాక్టర్ ఏ. శ్రీనివాస్ కంటి వెలుగు ప్రోగ్రాం ఆఫీసర్ కంటి



వెలుగు పరీక్ష శిబిరాన్ని పర్యవేక్షించారు. కంటి వైద్య శిబిరం లో పరీక్షలు జరిపిన వారి వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ.... ఈ కార్యక్రమాన్ని జిల్లాలో ప్రణాళిక బద్ధంగా నిర్వహిస్తున్నామన, 18 సంవత్సరాల వయసు పైబడిన వారు ఆయా గ్రామాలలో నిర్వహిస్తున్న కంటి వైద్య శిబిరాలలో పరీక్షలు చేసుకోవాలని, శిబిరంలలో కంటి పరీక్షలు జరిపిన అనంతరం అవసరమైన వారికి ఉచితంగా మందులు, అవసరమైన వారికి ఉచితంగా కండ్లద్దాలు అందిస్తున్నామని అన్నారు. గ్రామ సర్పంచ్ లక్ష్మీ దేవయ్య, డాక్టర్ పి. శ్రీధర్, ఏ. శ్రీనివాస్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి. రాజేందర్, సర్పంచ్ జి. లక్ష్మి దేవయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశం, ఏఎన్ఎమ్ లు సలీమ్ మొన్నిస, సుప్రియ, రాజేశ్వరి, ఆశాలు, పంచాయత్ సెక్రటరీ, అంగన్వాడి, వీఆర్ఏ మొదలైన వారు పాల్గొన్నారు.



జగిత్యాల జిల్లాకు సంబంధించిన దేవాదాయ శాఖ అభివృద్ధి పనుల నిమిత్తం మంత్రి ఇంద్రకరణ్ రెడ్డిని కలిసిన జిల్లా మంత్రి కొప్పుల ఈశ్వర్, కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు, జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్.

## జగిత్యాల ఖిల్లాలో గణతంత్ర వేడుకల ఏర్పాట్లు

**పరిశీలించిన చైర్పర్సన్ డా. భోగ శ్రావణి ప్రవీణ్**

**జగిత్యాల జనవరి 21 (ప్రజామంటలు):** భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్ల ను మున్సిపల్ చైర్పర్సన్ భోగ శ్రావణి ప్రవీణ్ పరిశీలించారు. శనివారం స్థానిక జగిత్యాల ఖిల్లా మైదానంలో జరగనున్న గణతంత్ర వేడుకల ఏర్పాట్లను మున్సిపల్ చైర్పర్సన్ భోగ



శ్రావణి ప్రవీణ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఖిల్లా మైదానాన్ని వేడుకల నిర్వహణ కోసం సిద్ధం చేయడంపై చైర్పర్సన్ అధికారులకు మరియు సిబ్బందికి సూచనలు చేశారు. మున్సిపల్ చైర్పర్సన్ భోగ శ్రావణి మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ నిర్వహణకు ఖిల్లా మైదానాన్ని సిద్ధం చేయాలని, తాగునీరు ఏర్పాటు చేయాలని, పారిశుధ్య నిర్వహణ, విద్యుత్ లైట్లు చేపట్టాలని అధికారులకు సూచించారు. వివిధ అభివృద్ధి, సంక్షేమ శాఖలు తమ శాఖల ప్రగతిని తెలియజేసే ప్రదర్శనలను ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ అల్లే గంగసాగర్, నాయకులు హైమద్, సిరికొండ సింగరావ్, వోద్ది రాంమోహన్, ధూమల్ల రాజు కుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్ బాలే ఎల్లం, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెండు రోజులపాటు
# గోల్కొండ కోట సందర్శన రద్దు

### జీ20 సమావేశాల నేపథ్యంలో నిర్ణయం

హైదరాబాద్,జనవరి21(ప్రజామంటలు): గోల్కొండ కోటను చూసేందుకు వస్తున్న పర్యాటకులకు బిగ్ న్యూస్ ఇది. జనవరి 28, 29 తేదీల్లో పర్యాటకులకు గోల్కొండ కోట చూసేందుకు అనుమతి లేదు. హైదరాబాద్ పర్యటనకు వస్తున్న జీ20 ప్రతినిధులు.. గోల్కొండ కోటను సందర్శించనున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. జీ20 సమావేశాల నేపథ్యంలో సమ్మిట్ వర్కింగ్ గ్రూప్ హైదరాబాద్‌లో పర్యటిస్తుంది.



ఇందులో భాగంగా చారిత్రక కట్టడమైన గోల్కొండ కోటను కూడా సందర్శించనుంది ఈ టీమ్. అలాగే రాణి మహల్‌ను కూడా సందర్శించే అవకాశం ఉంది.కాగా, జీ20 లీడర్స్ సమ్మిట్ ఈ ఏడాది సెప్టెంబర్ 9, 10 వ తేదీల్లో జరగనుంది. ఈ సదస్సుకు ముందు దేశంలోని 56 నగరాల్లో 215 కార్యవర్గ సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా హైదరాబాద్‌లో 6 సమావేశాలు జరుగనున్నాయి. తొలి సమావేశం జనవరి 28న జరుగనుండగా.. మార్చి 6,7, ఏప్రిల్ 26, 27, 28, జూన్ 7, 8, 9, జూలై 15, 16, 17 తేదీల్లో వివిధ మంత్రిత్వ శాఖల ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశాలు జరగనున్నాయి. ఇక ఈ పర్యటనలో భాగంగా G20 ప్రతినిధులు నగరంలో అనేక ప్రదేశాలను సందర్శించనున్నారు. మరోవైపు పోలీసులు సైతం పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ట్రాఫిక్ దారి మళ్లిస్తున్నారు. వారు ఎక్కడెక్కడ పర్యటిస్తున్నారో అక్కడక్కడ నిషేధాజ్ఞలు విధిస్తున్నారు. ఇకపోతే.. శుక్రవారం నాడు ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయాన్ని సందర్శించిన జీ20 సమ్మిట్ ప్రతినిధులు.. వ్యర్థ పదార్థాలతో రూపొందించిన జి-20 కళాఖండాన్ని ఓపెన్ చేశారు. జీ-20 సన్నాహక సమావేశాలకు ముందస్తు ప్రిపరేషన్‌లో భాగంగా ఇమ్మిగ్రేషన్, టూరిజం సిబ్బందికి నాలుగు రోజుల పాటు శిక్షణ ఇచ్చారు. ఈ వర్క్‌షాపులో ఏఎస్ఐ అధికారులు, మాన్యుమెంట్ గైడ్‌లు, ఇన్‌క్రెడిబుల్ ఇండియా టూరిస్ట్ గైడ్, రాణి మహళ్, గోల్కొండ ఫోర్ట్‌లోని సెక్యూరిటీ సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈ సెషన్‌లో పరిశుభ్రత, వ్యక్తిగత వస్త్రధారణ, మర్యాదలు, పర్యాటక అవగాహన, గైడెన్స్ ఇవ్వడంపై అవగాహన కల్పించారు.

# కాలిపోయిన భవనంలో అస్థిపంజరం లభ్యం

హైదరాబాద్,జనవరి21(ప్రజామంటలు): సికింద్రాబాద్‌లో జరిగిన అగ్ని ప్రమాద ఘటనలో ముగ్గురు వ్యక్తులు గల్లంతయిన విషయం తెలిసిందే. ఐతే ప్రమాదం నుంచి తప్పించుకునే అవకాశం లేనందున.. వారు సజీవ దహనమైనట్లు అధికారులు వెల్లడించారు. మృతదేహాలు కూడా కాలిబూడిదై ఉంటాయి. ఎముకలు, దంతాలు మాత్రమే మిగిలి ఉండే అవకాశముందని చెప్పారు. ఈ క్రమంలోనే వారి మృతదేహాల అవశేషాల కోసం గాలిస్తున్నారు. భవనం పూర్తిగా దెబ్బతినడంతో.. ఏ క్షణమైనా కూలే అవకాశమున్నందున.. ఎవరూ లోపలికి వెళ్లే పరిస్థితులు లేవు. ఐతే భవనం మొదటి అంతస్తు వెనక భాగంలో శిథిలాను తొలగిస్తున్న క్రమంలో ఓ వ్యక్తి అస్థిపంజరాన్ని గుర్తించిన అగ్నిమాపక శాఖ అధికారులు తెలిపారు. ఐతే ఆ డెడ్ బాడీ ఎవరిదన్న వివరాలు తెలియాల్సి ఉంది. మృతదేహాన్ని స్వాధీనం చేసకున్నాక.. ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపిస్తారు. పరీక్షల నివేదిక వచ్చిన తర్వాతే.. ఆ మృతదేహం ఎవరిదన్న దానిపై క్లారిటీ వస్తుంది.దక్కన్ మాల్ అగ్నిప్రమాదానికి గురైనప్పుడు అందులో ముగ్గురు సిబ్బంది చిక్కుకుపోయారని అధికారులు చెప్పారు. వారిని గుజరాత్‌కు చెందిన వసీమ్, జునైద్, జాహిద్‌గా గుర్తించారు. మంటలు చెలరేగిన తర్వాత.. తమ వస్తువులను తెచ్చుకునేందుకు లోపలికి వెళ్లారని.. మళ్లీ తిరిగి రాలేదని ప్రత్యక్షసాక్షులు చెప్పారు. వారి సెల్ ఫోన్ లోకేషన్ కూడా కాలిపోయిన భవనంలోనే చూపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆ ముగ్గురు వ్యక్తులు భవనంలోనే చనిపోయి ఉంటారని నిర్ధారణకు వచ్చారు. దీనిపై ఇప్పటికే కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. ఐతే వారి మృతదేహాలు లేదా అవశేషాలను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు. లోపలికి వెళ్లే అవకాశం లేకపోవడంతో.. డ్రోన్‌ను పంపించి.. లోపలి దృశ్యాలను కమెరాల సాయంతో పరిశీలిస్తున్నారు. భవనం నుంచి ఇంకా వేడి వస్తుంది. ఫోమ్‌ని.. నీటిని చల్లుతున్నారు. పూర్తిగా లోపలికి వెళ్లకుండా.. కొంత పరిధి మేరకే లోపలికి వెళ్లేందుకు అనుమతి ఉండడంతో.. అక్కడి వరకు





వెళ్లి.. పరిశీలిస్తున్నారు అధికారులు. మరోవైపు అగ్నిప్రమాదానికి గురైన దక్కన్ మాల్‌ని కూల్చాలని అధికారులు నిర్ణయించారు. మరో కమిటీ నివేదిక వచ్చాక.. కూల్చివేత పనులు ప్రారంభించనున్నారు. ప్రమాదానికి గురైన భవనం ఆరంతస్తులు ఉండడంతో.. అది కూలిపోతే.. పక్కనున్న భవనాలు కూడా దెబ్బతినే ప్రమాదముంది. ఈ నేపథ్యంలో చుట్టుపక్కల ప్రాంతాలకు ఎవరినీ అనుమతించడం లేదు. ఆ ఇళ్లల్లోని ప్రజలను కూడా ఖాళీ చేయించారు. పక్క భవనాలను ఇబ్బంది కలగకుండా.. ఉన్నచోటే కూల్చాలని అధికారులు భావిస్తున్నారు. ఒకటి రెండు రోజుల్లో కూల్చివేత పనులు పూర్తయ్యే అవకాశముందని అంచనా వేస్తున్నారు.

# అందరికీ ప్రభుత్వ పథకాలు

### అభివృద్ధిలో అగ్రగామిగా తెలంగాణ : మంత్రి వేముల ప్రశాంతరెడ్డి



నిజామాబాద్,జనవరి21(ప్రజామంటలు): రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకం అర్హులకు అందేలా చూడాలని, అప్పుడే సీఎం కేసీఆర్ కలలు నెరవేర్చిన వారమవుతామని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. తాజాగా కంటివెలుగు కోసం ప్రజలకు వెలుగుచూపాలని అన్నారు. బిజెపికి తెలంగాణలో సీన్ లేదని, అన్ని ఎన్నికల్లో కూడా గులాబీ జెండానే ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఎప్పుడు జరగని అభివృద్ధి ఈ ఎనిమిదేండ్లలో చేసి చూపించిన ఘనత సిఎం కెసిఆర్‌దని అన్నారు. మరో 20 ఏళ్ల పాటు రాష్ట్రంలో సీఎంగా కేసీఆరే కొనసాగుతారని తెలిపారు. అలాగే కేంద్రంలోనూ సత్తా చాటి బిజెపిని దెబ్బకొడతామని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలని కొనియాడారు. అభివృద్ధి చేసుకోవడం ద్వారా సీఎం కేసీఆర్ కన్న కలలను సాకారం చేద్దామని అన్నారు. దశాబ్దాల కాలం నుంచి ఎన్నో గ్రామాలు ఒకే గ్రామ పంచాయతీ పరిధిలో అనుబంధంగా ఉండేవన్నారు. మెజార్టీ ఉన్న గ్రామాలే అభివృద్ధి చేసుకొనే వారని, మిగతా చిన్న గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. చిన్న గ్రామ పంచాయతీ లతోనే అభివృద్ధి జరుగుతుందనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ పంచాయతీలను ఏర్పాటు చేశారన్నారు. దీంతో దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న వారి కల నెరవేరిందన్నారు. తండాలను పంచాయితీలుగా చేయడంతో స్వయం పాలన మొదలయ్యిందన్నారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు పార్టీకి అఖండ విజయాన్ని చేకూర్చాయ న్నారు. కెసిఆర్ వచ్చాకే ఆసరా పింఛన్లు పెరిగాయని, అదేవిధంగా కల్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతులకు రైతుబంధు పథకం, రైతుభీమా పథకాలను ప్రవేశపెట్టిందని అందరూ వీటిని ఉపయోగించు కోవాలన్నారు.

# తెలంగాణలో పెరిగిన ఉపాధి అవకాశాలు

### గ్రామాలకు తిరిగి వస్తున్న ప్రజలు

వనపర్తి,జనవరి21(ప్రజామంటలు): తెలంగాణ ప్రభుత్వం గ్రామీణా ప్రాంతాల్లో కల్పిస్తున్న సౌకర్యాలతో పట్టణాల నుంచి గ్రామాలకు తిరిగి వలసలు వస్తున్నారని వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి




తెలి పారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ ఎనిమిదేళ్ల పాలనలో గ్రామాలు, పట్టణాల రూపురేఖలు మారాయని తెలిపారు.ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుచూపుతో పల్లె, పట్టణ ప్రగతి కార్యక్రమాలతో మౌళిక వసతులు, సదుపాయాలు పెరిగాయని అన్నారు.వనపర్తి మండలం చిమనగుంట పల్లిలో పల్లెనిద్రలో భాగంగా గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వనపర్తి క్యాంపు కార్యాలయంలో 70 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.20.64 లక్షల విలువైన చెక్కులను అందజేసి వారితో సహపంక్తి భోజనం చేశారు. పల్ల్ చెరువుపై రూ.కోటి 15 లక్షలతో, వశ్యా తండాలో రూ.84 లక్షలతో నిర్మించే సీసీ రహదారులు, మెట్ పల్లిలో రూ.45 లక్షలతో నిర్మించే సీసీ డ్రెయిన్ నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. రాజనగరం అమ్మచెరువు పనులను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, సీసీ రహదారులు, డ్రైనేజీల నిర్మాణంతో సౌకర్యాలు మెరుగయ్యాయని వివరించారు.మిషన్ భగీరథ పథకంతో ప్రతి ఇంటికీ శుద్ధమైన తాగునీరు అందుతుందని పేర్కొన్నారు. చెరువులు, కుంటల మరమ్మతులతో సాగునీటి వసతులు, భూగర్భ జలాలు పెరిగాయని అన్నారు.వనపర్తి చుట్టూ ఉన్న చెరువుల పునరుద్ధరణతో ప్రజలకు ఆహ్లాదంతో పాటు పట్టణంలో బోరుబావులు రీఛార్జ్ అయ్యాయని వెల్లడించారు. రహదారుల విస్తరణ పూర్తయితే వనపర్తి మోడల్ పట్టణంగా నిలుస్తుందని పేర్కొన్నారు. అభివృద్ధి ఫలాలు పేదలకు అందాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు.దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా ప్రతి నెలా 47 లక్షల మందికి ఆసరా ఫించన్లు అందజేస్తున్నామని మంత్రి వివరించారు. దళారులు, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలను అమలు చేస్తున్నామని వివరించారు.

# అన్నదాతకు మేలు చేసే పథకం

### కెసిఆర్ నిర్ణయాలతో రైతుల ఆనందం

నిజామాబాద్,జనవరి21(ప్రజామంటలు): సాగుకు ఉపక్ర మించే సమయంలో అవసరమైన పెట్టుబడులతో పాటు ఎరువులు కొనుగోళ్లు చేసేందుకు అన్నదాతలు ప్రైవేటు వ్యాపారుల వద్ద వడ్డీకి అప్పులు




తెస్తుంటారు. చాలా సందర్భాల్లో ఇదే వారి పాలిట శాపంగా మారుతోంది. డబ్బులు తీసుకోకుండానే అప్పటికప్పుడు ఎరువులు ఇచ్చే వ్యాపారులు పంట పండించిన తర్వాత తప్పకుండా తమకే విక్రయించాలనే షరతు పెడుతుంటారు. పైగా ధర వారి ఇష్టప్రకారమే చెల్లిస్తుంటారు. విధిలేని పరిస్థితుల్లో రైతులూ వీరినే ఆశ్రయించాల్సి వస్తోంది. బహిరంగ మార్కెట్లో ఎక్కువ ధర ఉన్నా చాలా సార్లు తక్కువ మొత్తానికే తమ ఉత్పత్తులను అమ్ముకుంటుంటారు. రైతుబంధు కింద సాయంతో ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. ప్రతి రైతు ఖాతాలోనూ ఎకరాకు రూ.10వేల చొప్పున జమచేస్తామని ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి కేసీఆర్ నిలుపుకున్నారు. సిఎం కెసిఆర్ నిర్ణయంతో ఇక వడ్డీ వ్యాపారులను ఆశ్రయించే దౌర్భాగ్యం పోతుందని రైతులు అంటున్నారు. ప్రతి వూరిలోనూ గ్రామ రైతు సంఘాలను ఏర్పాటు చేసుకుని, ఆధునిక వ్యవసాయ పద్ధతులను తెలుసుకునేలా వీటిని ఉపయోగించు కోవాలి. జిల్లాలో చిన్న, సన్నకారు రైతులే అధికం. ఇలాంటి రైతులంతా స్థానికంగా ఉండే వడ్డీవ్యాపారుల చేతుల్లో నలిగిపోతున్నారు. ప్రధానంగా ఎరువులు, పురుగు మందులు, విత్తనాల కొనుగోలు కోసం వీరి వద్దకు వెళ్లి చివరకు వారికే ధాన్యాన్ని ఇచ్చేస్తుంటారు. వీరిని ఆదుకునేందుకు సీఎం కేసీఆర్ తాజాగా ప్రకటించిన నిర్ణయంతో జిల్లాలోని రైతులకు లబ్ది చేకూరనుంది. వ్యవసాయ శాఖ అధికారుల అంచనా ప్రకారం వానాకాలంలో సాగుచేసే పంటలకు యూరియా, డీఏపీ, కాంప్లెక్స్, పొటాష్ ఎరువులు అవ సరం. యూరియా, మిశ్రమ ఎరువుల కోసం ఎకరాకు రూ.5వేల వరకు వీరు వెచ్చిస్తుంటారు. సీఎం సూచ నల మేరకు ప్రతి వూరిలోనూ గ్రామ రైతు సంఘం ఏర్పాటయితే మెరుగైన వ్యవసాయ విధానా లను పరస్పరం

## ఏడుపాయలకు పోటెత్తిన భక్తులు

మెదక్,జనవరి21(ప్రజామంటలు): మాఠ అమావాస్య సందర్భంగా ఏడుపాయల జాతరలో అమ్మవారిని దర్శించుకున్నారు. మాఘ మాసంలో బహుళ అమావాస్య అందరినీ దైవ సన్నిధికి నడిపిస్తూ మోక్ష ప్రాప్తి కోసం ఆలోచింపజేస్తుంది. ఏటా మాఘ అమావాస్య సందర్భంగా నిర్వహించే జాతరకు ఏడుపాయల దుర్గామాత ఆలయం ముస్తాబైంది. పుణ్యస్నానాల కోసం తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, ప్రాంతాల నుంచి సుమారు లక్షమంది వరకు భక్తులు వచ్చారు. ఈ నేపథ్యంలో అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు. ఆలయం వద్ద షవర్లు ఏర్పాటు చేశారు. చెక్‌డ్యాంలో సైతం ఘనపూర్ ఆనకట్ట నుంచి నీటిని నింపారు. ఆలయం వద్ద భక్తుల సౌకర్యం కోసం క్యూలైన్లు ఏర్పాటు చేశారు. షామియానాలు ఏర్పాటు చేశారు. ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. హైదరాబాద్, సికింద్రాబాద్, నర్సాపూర్, మెదక్ తదితర ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలను నిలపడానికి టేకుల గడ్డ వద్ద ఏర్పాటు చేశారు. ఇక ఉమ్మడి మెదక్ జిల్లాలోని బొడ్మట్‌పల్లి, జహీరాబాద్, రాయిపల్లి, బీదర్ తదితర ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలు నిలపడానికి నాగ్సాన్‌పల్లి వైపు ఉన్న చెలిమెల కుంట వద్ద పార్కింగ్ ఏర్పాటు చేశారు.

## కేసీఆర్ కళ్లకి అద్దాలు పెట్టించాలి

### మోడీ అభివృద్ధిని కేసీఆర్ కు చూపించాలి

### బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్

హైదరాబాద్,జనవరి21(ప్రజామంటలు): నగరం లోపల, వెలుపల పెద్ద ఎత్తున అక్రమ భవన నిర్మాణాలు కొనసాగుతున్నాయని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. బిల్డింగ్



రెగ్యులరేషన్ స్కీంపై హైకోర్టు మొట్టికాయలు వేసినా పురపాలక శాఖ మంత్రికి పట్టదని ఆయన విమర్శించారు. పురపాలక శాఖ మొత్తం అవినీతి మయమైందని ఆరోపించారు. అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా కేటీఆర్ ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. కేటీఆర్ ఒక అసమర్థ మంత్రి అంటూ మండిపడ్డారు. ప్రతి కంపెనీ పెట్టుబడిలో కేటీఆర్ వాటా ఉందన్న ఆయన.. పారిశ్రామిక వాడల మీద కేటీఆర్ కన్ను వేశారని ఆస్తులను కాజేస్తున్నారని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ఆరోపించారు. బీఆర్ఎస్ అప్లికేషన్ మీద సంతకం పెట్టేందుకు, ఢిల్లీలో భవన శంకుస్థాపనకు, ఖమ్మం సభకు కేటీఆర్ రాలేదని ఆయన చెప్పారు. దీనిని బట్టి చూస్తే హరీశ్‌రావును ఢిల్లీకి వెళ్లగొట్టి.. రాష్ట్రాన్ని కేటీఆర్ హస్తగతం చేసుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్ మంత్రి వర్గంలో అతిపెద్ద అవినీతి మంత్రి కేటీఆర్ అంటూ ధ్వజమెత్తారు. కామారెడ్డి, జగిత్యాల మాస్టర్ ప్లాన్ కూడా కేటీఆర్ దుర్బుద్దే అంటూ విమర్శించారు. కంటి వెలుగులో తొలి కంటి ఆపరేషన్ కేసీఆర్‌కు చేయించాలన్నారు. కేసీఆర్ కళ్లకి అద్దాలు పెట్టించి.. మోడీ అభివృద్ధిని చూపించాలన్నారు. దేశంలోనే ఏకైక దళిత వ్యతిరేక ముఖ్యమంత్రి కేసీఆర్ అంటూ ఆయన విమర్శలు గుప్పించారు. శాసనసభ, మండలికి కేసీఆర్ అర్థం లేకుండా చేశారన్నారు. శాసన మండలి ఛైర్మన్ రాజకీయాలకు అతీతంగా ఉండాలి కానీ.. ఆయన రోజూ రాజకీయాలే మాట్లాడుతున్నారన్నారు. శాసన మండలి చైర్మన్ పదవికి రాజీనామా చేసి రాజకీయాలు మాట్లాడాలని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ డిమాండ్ చేశారు.

## కరీంనగర్‌లో ఆర్టీసీ బస్సు డ్రైవర్ల సమ్మె సైరన్

హైదరాబాద్,జనవరి21(ప్రజామంటలు):కరీంనగర్ లో ఆర్టీసీ బస్టాండ్‌లో సమ్మె సైరన్ మోగింది. బస్సు డ్రైవర్ల సమ్మె కారణంగా ఇవాళ తెల్లవారుజాము నుంచే ఇతర ప్రాంతాలతో పాటు గ్రామాలకు వెళ్లే అద్దె బస్సులు నిలిచిపోయాయి. దీంతో గ్రామీణ ప్రాంతాల నుంచి కరీంనగర్‌కు వచ్చే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విద్యా ర్థులు కూడా సమయానికి పాఠశాలలు, కళాశాలలకు చేరుకోలేక పోతున్నారు. నామమాత్రపు వేతనాలతో పాటు వేధింపులు కూడా తీవ్రంగా మారాయని బస్సు డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ అధికారుల వివక్ష, వేధింపులను ఆపాలని డ్రైవర్లు డిమాండ్ చేస్తున్నారు. నేడు ఉదయం కరీంనగర్ ఆర్టీసీ డిపో ఎదుట బస్సు డ్రైవర్లు తమకు న్యాయం చేయాలంటూ నినాదాలు చేయడంతో బస్ స్టేషన్ పరిసరాలు దద్దరిల్లాయి. బస్సు డ్రైవర్ల నిరసనకు సిఐటియు కూడా మద్దతు తెలపడంతో ఆందోళన తీవ్ర రూపం దాల్చింది. దాదాపు నెల రోజుల క్రితం ఇదే తరహాలో సమ్మె చేయడంతో అధికారులు అద్దె బస్సుల యాజమాన్యంతో చర్చలు జరిపి ఆందోళనలు విరమించారు. ఇవాళ మళ్లీ అదే డిమాండ్లతో అద్దె బస్సుల డ్రైవర్లు నిరసనకు దిగారు. సమ్మె కారణంగా అద్దె బస్సులు, ప్రైవేట్ బస్సులు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో గ్రామీణ ప్రాంతాల ప్రయాణికులు గమ్యస్థానాలకు చేరుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమాచారం అందుకున్న పోలీసులు ఆర్టీసీ డిపోలపై పెద్ద ఎత్తున దాడులు నిర్వహించారు.

# వ్యర్థాలతో నిండిన మంజీరా నది

### దుర్వాసన వెదజల్లుతున్న నీరు

### ఏడుపాయల ఆలయంలో భక్తుల ఆగ్రహం

మెదక్,జనవరి21(ప్రజామంటలు):జిల్లాలోఏడుపాయలలో అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు తిప్పలు తప్పడం లేదు. నేడు మాఘ అమావాస్య కావడంతో మంజీరా నదిలో పుణ్య స్నానాలు అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదని, పుణ్య స్నానాలు ఎలా ఆచరించాలని ప్రశ్నిస్తున్నారు భక్తులు. ఇంతటి ప్రతిష్టాత్మకంగా వున్న ఆలయం వద్ద ఆలయ అధికారులు చర్యలు తీసుకోకుండా ఉండటం



ఆచరించనున్న భక్తులు తీవ్ర నిరసకు గురయ్యారు. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భక్తులు తరలిరానున్న నేపథ్యంలో.. కనీస ఏర్పాట్లు కూడా ఆలయ అధికారులు చేయలేదని భక్తుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆలయ పరిసరాల్లో కంపుకొడు తున్న మంజీరా నదిలో స్నానం చేయాలంటే ముక్కు ముసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. మంజీరా లోని నీరు రంగులు మారిందని వాపోతున్నారు. డ్రైనేజ్ వ్యర్దాలు నదిలోనే కలుస్తుండటంతో కంపుకొడు తుందని ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు భక్తులు. పుణ్య స్నానాలు చేద్దామని వచ్చిన భక్తులు తీవ్రంగా మండిపడుతున్నారు. విడూరంగా వుందని వాపోతున్నారు. ఇవాళ మాఘ అమావాస్య కావడంతో భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తారని ఇలాంటి నీటి స్నానం ఎలా చేయాలని ప్రశ్నిస్తున్నారు. ఆలయ పరిసర ప్రాంతంలో కూడా చెత్త పేరుకుపోయిందని తాగునీరు కూడా లేదని తీవ్ర స్థాయిలో మండిపడు తున్నారు.

ఇప్పటికైనా అధికారులు ఆలయ పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత చేయాలని, మంజీరా నీటిలో కలుస్తున్న వ్యర్థ నీటిని, డ్రైనేజ్ వ్యర్థాలను వెంటనే తీసివేసి భక్తులకు నీటి సౌకర్యలను కల్పించే విధంగా చర్యలు చేపట్టలని కోరుతున్నారు. మరి దీనిపై ప్రభుత్వం ఎలా స్పందించనుందో వేచి చూడాలి.

# వైభవంగా ప్రారంభమైన నాగోబా జాతర

కేస్లాపూర్,జనవరి21(ప్రజామంటలు): నిశరాత్రి కూడా అడవంతా ఆనంద తాండవం చేస్తూ వెలుగు నింపుతుంది. అదే అడవిబిడ్డలు అత్యంత పవిత్రంగా జరుపుకునే కేస్లాపూర్ నాగోబా జాతర. మెస్రం వంశీయులు స్వయంగా పునః నిర్మించుకున్న నాగోబా ఆలయంలో ఈ ఏడాది అత్యంత వైభవంగా పూజలు మొదలయ్యాయి.



మెస్రం వంశస్తులు జరిపే ఘన.. జన.. వన.. జాతర నాగోబా. ఒకే చోటుకు.. మూడు రాష్ట్రాల ఆదివాసీలను చేర్చే జాతర నాగోగా. పుష్యమాస అమావాస్య రోజున జాతర మొదలవుతుంది. అడవి బిడ్డల అపురూప జాతర నాగోబా. శనివారం నుంచి అత్యంత ఘనంగా ప్రారంభమ వుతాయి. గంగా జలాభిషేకంతో ప్రారంభమయ్యే నాగోబా జాతర.. ఆద్యంతం గిరిజన సంప్రదాయాల నడుమ అత్యంత వైభవంగా జరుగుతుంది. పుష్యమాసపు అమావాస్య అర్ధరాత్రి లోకమంతా నలుపు రంగు పులుముకుంటే.. అడవిబిడ్డల అడ్డా.. ఆదిలాబాద్‌లోని కేస్లాపూర్‌లో మాత్రం దేదీప్యమానమైన వెలుగుల మధ్య ఈ జాతర మొదలవుతుంది. చిమ్మ చీకట్లలో చల్లటి గాలుల మధ్య దట్టమైన అడవి పండగ వాతావరణంతో కళకళలాడుతుంది. తర తరాల సంప్రదాయంగా.. అడవిబిడ్డలు ఎంతో నిష్టగా నాగదేవునికి ప్రత్యేక పూజలు జరుపుతారు. ఆదిలాబాద్ జిల్లా అడవుల్లో గోండు గిరిజనుల్లోని మెస్రం వంశస్తులు జరిపే అతి పెద్ద గిరిజన జాతర నాగోబా జాతర.

ఈ జాతర ఆదివాసీల ఐక్యతను చాటుతుంది. అప్పటి వరకూ చెట్టుకొకరు పుట్టకొ కరుగా ఉండే ఆదివాసీ, గోండ్, కోలామ్, పరదాస్, మెస్రం వంశీయులంతా ఈ జాతరలో ఒక్కచోటికి చేరుతారు. జాతర కోసం మహారాష్ట్ర, చత్తీస్ ఘడ్ నుంచి వారం రోజుల ముందే బండ్లపై ఇంద్రవెల్లి మండలంలోని కేస్లాపూర్ చేరుకుంటారు. ఈ ప్రయాణం కూడా అత్యంత నిష్టతో ప్రకృతితో మమేకమవుతూ సాగుతుంది. గంగాభిషేకంతో మొదలై.. ప్రజాదర్బార్, బేటింగ్ ల వంటి ప్రధాన ఘట్టాలతో ఈ జాతర జరుగుతుంది.. ఈ రోజు అమావాస్య కావడంతో.. అర్ధరాత్రి పవిత్ర గోదావరీ నదీ జలాల అభిషేకంతో ఈ జాతర మొదలవుతుంది. ఉదయం మర్రి చెట్ల నుంచి పూజ సామాగ్రి సేకరిస్తారు. అక్కడి నుంచి నాగోబా ప్రధాన ఆలయం చేరుకుంటారు మెస్రం వంశీయులు. ఈ పాదయాత్ర చూసేందుకు రెండు కళ్లు చాలవు. అంత అద్భుతంగా సాగుతుంది. ఏడు కావడిలలో నెయ్యి, పుట్టతేనె, బెల్లం, గానుగ నూనె వంటి వస్తువులు ఉంచుకుని.. 125 గ్రామాలు తిరిగి.. కాలి నడకన ప్రయాణిస్తారు. గోదావరి నుంచి తెచ్చిన పవిత్ర గంగాజలంతో నాగోబా ఆలయానికి చేరుకుంటారు. ఆ పై ఆలయంలో మహాపూజ ప్రారంభమవుతుంది. ఉదయం 12 గంటల నుంచి ఏడు గంటల పాటు నిరంతరాయంగా సాగే గంగాభిషేకం అత్యంత రమణీయంగా సాగుతుంది. రాత్రంతా నాగదైవానికి పవిత్ర పూజలు చేస్తారు మెస్రం వంశీయులు. ఆ తర్వాత వరుసగా మూడు రోజుల పాటు కోలాహాలంగా ఈ జాతర కొనసాగుతుంది. చివరి రోజు ప్రజాదర్బార్ నిర్వహిస్తారు. దీనికి స్థానిక ఎంపీ, మంత్రులు, ఎమ్మెల్యేలతోపాటు జిల్లా అధికారులంతా హాజరవుతారు. ఇది ఎన్నికల ఏడాది కావడంతో నాగోబా దర్శనానికి కేంద్ర గిరిజన మంత్రి, రాష్ట్రమంత్రులు సైతం హాజరయ్యే అవకాశముంది. ఈ నెల ఇరవై ఎనిమిది వరకూ ఈ జాతర కొనసాగనుంది.

## విశ్వకర్మ పరపతి సంఘ
# క్యాలెండర్ ఆవిష్కరణ

**జనగామ జనవరి 21 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంలో విశ్వకర్మ పరపతి సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ వీరబ్రహ్మేంద్ర స్వామి కార్యాలయంలో



శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం జిల్లా అధ్యక్షులు దీగోజు నరసింహ చారి, పరపతి సంఘం అధ్యక్షులు దిగోజు సాంబచారి, ప్రధాన కార్యదర్శి సాతెల్లి రాజు, కోశాధికారి సరబోజు రాజు, ఉపాధ్యక్షులు భత్తోజు సిద్ధిరాములు, ప్రచార కార్యదర్శి చెల్లోజు నవీన్ చారి పాల్గొన్నారు.



మేము సైతం ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాయా డెకోలం షాప్ యజమాని రాధా కిషన్, దినేష్ కుమార్, అమిత్ కుమార్ మానవతా దృక్పథంతో అన్నదానం. పాల్గొన్న ఫౌండేషన్ అధ్యక్షుడు తుంగ కౌశిక్ , ఫౌండేషన్ ఆర్గనైజేషన్ కమిటీ సభ్యులు,గన్ను కార్తీక్,అబ్బాస్, అసర్ల సుభాష్, సాయి, రుద్ర, అనూష, ప్రసన్న కుమార్



జగిత్యాల పట్టణ కుమ్మరి సంఘము అధ్యక్షునిగా ఎన్నికైన సిరికొండ శ్రీనివాస్. మున్సిపల్ చైర్పర్సన్ డా. శ్రావణిప్రవీణ్ ని మర్యాదపూర్వకంగా కలువగా వారిని శాలువాతో సత్కరించిన చైర్పర్సన్ డా. భోగ శ్రావణిప్రవీణ్. కార్యక్రమంలో నాయకులు సిరికొండ లక్మన్,మహేష్, ప్రవీణ్, ఉదయ్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అంబేద్కర్ సంఘం
# క్యాలెండర్ ఆవిష్కరణ

ఎల్కతుర్తి జనవరి 21 (ప్రజామంటలు): మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద , తెలంగాణ అంబేద్కర్ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, రాష్ట్ర కమిటీ సభ్యుడు మేకల చేరాలు, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు తూముల సదానందం, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు అంబాల ఆనంద్, మండల అధ్యక్షుడు ఆర్య రాజు, నాయకులు రేణిగుంట్ల సాంబయ్య, శనిగరం వెంకటేష్ అంబాల సుమన్, రవి, నరేష్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.



పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుని మర్యాదపూర్వకంగా కలిసి జగిత్యాల జిల్లా పరిషత్ కు నిధులు మంజూరు చేయాలని కోరిన జిల్లా జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్. వెంట భూపాలపల్లి జడ్పీ చైర్ పర్సన్ హర్షిని రాకేష్ ఉన్నారు.

## ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ
# పథకాల అమలులో ముందంజ

**జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**

**జనగామ జనవరి 21 (ప్రజామంటలు):** జనగామ జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ పాగాల సంపత్ రెడ్డి అధ్యక్షతన జిల్లా పరిషత్ పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిలుగా జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య, జనగామ ఎమ్మెల్యే ముత్తి రెడ్డి యాదగిరిరెడ్డి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య లు హాజరైయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు ప్రజలకు చేరవేయడంలో జిల్లా అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది, ప్రజా ప్రతినిధుల సహకారంతో జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతున్నామని మరింత వేగంతో పని చేస్తామని అన్నారు. జిల్లాలో కంటి వెలుగు కార్యక్రమం, వైద్య ఆరోగ్య సేవలు, ఇతర కార్యక్రమాలు విజయవంతంగా పక్కా ప్రణాళికతో అమలు చేస్తున్నామన్నారు. జనగామ జిల్లా పరిషత్ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి మాట్లాడుతూ.... జిల్లాలో రైతు సేవలు, కరెంట్ సమస్యల పరిష్కారం, పౌర సరఫరాల సేవలు, విద్య,వైద్య ఆరోగ్య సేవలు, గ్రామాల్లో చేపట్టే వివిధ అభివృద్ధి పనులపై జిల్లా పరిషత్ సభ్యులు, ప్రజా ప్రతినిధుల సూచనలు, సమస్యలు ఉంటే పరిశీలించాలని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలన్నారు. జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి మాట్లాడుతూ.... జిల్లాలో ఇప్పటికే చేపడుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి పెండిగ్ లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చర్యలు, కరెంట్ కు సంబంధించిన సేవల గురించి, మన ఊరు మనబడి పనులు, పౌర సరఫరాల సేవలు, వైద్య ఆరోగ్య శాఖ సేవలు జిల్లా ప్రజలకు ఏలాంటి సహాయం ఐనా వెంటనే స్పందించి సేవలు అందించాలని సంబంధిత




అధికారులను కోరారు. స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య మాట్లాడుతూ జిల్లాలో ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు మరింత వేగంతో ఏలాంటి సమస్యలు రాకుండా అధికారులు సిబ్బంది పని చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా పరిషత్ సభ్యులు జెడ్పీటీసీలు, ఎంపిపిలు, జెడ్పీ సీఈవో ఎన్. వసంత, ఎన్పిడిసిఎల్ ఎస్ఈ వేణు మాధవ్, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి. రాం రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఏ. మహేందర్, జిల్లాలోని అన్ని విభాగాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా 'కళా మేళ'

**ప్రతిభ చూపిన కొత్తకొండ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు**

**ఆకట్టుకున్న చిత్రలేఖనం, చేతిపనుల ప్రదర్శన**

**జాతీయ స్థాయిలో పాఠశాలకు పతకాల పంట**

**భీమదేవరపల్లి జనవరి 21 (ప్రజామంటలు):** మండలంలోని కొత్తకొండ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులచే గీయబడిన డ్రాయింగ్స్, తయారు చేసిన క్రాఫ్ట్ లచే స్కూల్



హెచ్ఎం సునీతారాణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కళామేళ కన్నుల పండువగా జరిగింది. విద్యార్థుల ప్రతిభని టీచర్లు, గ్రామస్థులు ప్రశంసించారు. అనంతరం ఇటీవల జాతీయ స్థాయిలో ముంబైలో నిర్వహించిన రంగోత్సవ్ డ్రాయింగ్ కాంపిటీషన్ లో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. జాతీయ స్థాయిలో ఏడవ తరగతి విద్యార్థి కే. అశ్విన్ కి సెకండ్ ప్రైజ్, 8వతరగతి విద్యార్థినీ కే. అక్షిత కు ఫోర్త్ ప్రైజ్, శైనీ, చంటి లకు ఆర్ట్ మెరిట్ అవార్డులు, ఇద్దరికి సర్ప్రైజ్ గిఫ్టులు, పన్నెండు బంగారు, ఆరు వెండి, ఐదు రాగి పథకాలు సాధించారు. విద్యార్థులను తీర్చిదిద్దిన డ్రాయింగ్ టీచర్ ముంజాల శ్రీకాంత్ కు కళా భూషణ్ అవార్డు, క్రాఫ్ట్ టీచర్ అన్నారపు మల్లేశంకు ఎక్సెలెన్స్ అవార్డు, స్కూల్ హెచ్. ఎం. సునీతారాణికి కృతిశీల్ ప్రధ్యాపక్ పురస్కారాలను జడ్పీ



చైర్మన్ సుధీర్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ వంగ రవి, ఎంపీపీ జక్కుల అనిత, సర్పంచ్ ప్రమీల సంపత్, ఉపసర్పంచ్ కృష్ణ, ఎంపీటీసీ రాజమణి శ్రీనివాస్, ఎస్ఎంసీ ఛైర్మన్ శారద, కొత్తకొండ దేవస్థాన ఛైర్మన్ కుమారస్వామి, ఉపాధ్యాయ బృందం, విద్యార్దుల తల్లి దండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# జెజెఎస్ జగిత్యాల జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

**జిల్లా అధ్యక్షుడిగా మర్రిపెల్లి శ్రీనివాస్**

**జగిత్యాల 21 జనవరి (ప్రజామంటలు):** జననీ జన్మభూమి స్టూడెంట్స్ సూసైడ్స్ అండ్ క్రైమ్స్ ఎరాడికేషన్ సొసైటీ (జెజెఎస్) జగిత్యాల జిల్లా నూతన అధ్యక్ష, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు జెజెఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొమురవెల్లి భూమేశ్, స్టేట్ చైర్మెన్ షిహాన్ కె.వసంత్ కుమార్ మరియు ముఖ్య సలహాదారు బి.రాజేందర్ లు తెలిపారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని ప్రేమానంద దివ్య సత్సంగ్ మరియు ధ్యాన కేంద్రంలో జగిత్యాల జిల్లా కార్యవర్గాన్ని ఎకగ్రీవంగా ఎన్నుకోగా జెజెఎస్ నూతన జగిత్యాల జిల్లా అధ్యక్షుడిగా మర్రిపెల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా పల్లె హరీశ్, కోఆర్డినేటర్ గా పి. శంకర్, ప్రధాన కార్యదర్శి శ్రీపాద నాగేంద్ర శర్మ,సహాయ కార్యదర్శులుగా టి.విజయ్,ఉప్పుల సాయిక్రిష్ణ, సలహాదారులుగా కె.నరేశ్,వి.పవన్ కార్యక్రమంవర్గ సభ్యులుగా సంజయ్,శ్రీనివాస్ ఎన్నికయ్యారు. అనంతరం జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన మర్రిపెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.... గత ఐదు సంవత్సరాలుగా జెజెఎస్ విద్యార్థుల ఆత్మహత్యలు నేరాల నిర్మూలన పై రాష్ట్రం లోని పలు జిల్లాల్లో ఉచిత అవగాహన సదస్సులు నిర్వహించి ఆత్మహత్యలు, నేరాల నిర్మూలన కు కృషి చేస్తుందని, అదేవిధంగా ఉచిత కౌన్సెలింగ్ గైడ్ లైన్స్ కూడా నిర్వహిస్తుందని అన్నారు. నిస్వార్థంగా దేశానికి



సేవచేస్తున్న జెజెఎస్ ఆశయ సాధన కోసం జిల్లాలో తమ వంతుగా కృషి చేస్తామని జెజెఎస్ నూతన అధ్యక్షులు మర్రిపెల్లి శ్రీనివాస్, మిగతా కార్యవర్గ సభ్యులు అన్నారు. ఈ ఎంపిక కు సహకరించిన జెజెఎస్ రాష్ట్ర కార్యవర్గానికి, సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పోషణ బాధ్యతలు తన కుమారునికి అప్పచెప్పాలని
# ఓ వృద్ధురాలు ఆర్డీవోకు వినతి

**జగిత్యాల జనవరి 21 (ప్రజామంటలు):** అమ్మ నా పోషణ బాధ్యతలు నా కుమారునికి అప్పజెప్పు తల్లి అంటూ జగిత్యాల రెవిన్యూ డివిజనల్ అధికారికి మొరపెట్టుకున్నా 98 ఏళ్ళ వృద్ధురాలు తల్లి.... చిన్న కొడుకు పట్టించుకోకుండ ఉంటున్నాడని నాకు న్యాయం చేయాలని అంటూ ఓ వృద్ధురాలు తన గోడును. జగిత్యాల ఆర్డీవో కార్యాలయంలో ఏ.ఓ. రాజ్ మనోహర్ రెడ్డికి వెల్ల బోసుకోగా 'బాధపడకు అమ్మ నేను న్యాయం చేయిస్తాను' అంటూ.. ఆర్డీవో మాధురి మేడంకు చెప్పి న్యాయం చేయిస్తాను అంటూ ధైర్యం చెప్పారు. ఏ.ఓ. రాజ్ మనోహర్ రెడ్డి వివరాలకు వెళ్తే జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం జైనా గ్రామానికి చెందిన వృద్ధురాలు టేకుమట్ల లస్మవ్వ భర్త టేకుమాట్ల బాలయ్యలకు ఇద్దరు కుమారులు, నలుగురు కుమారులు ఉన్నారు. కుమార్తెల పెండ్లిలు చేశామని తెలిపారు. నా ఇద్దరు కుమారులు 10 ఎకరాల భూమిని పంచి ఇచ్చిన నన్ను ఆదుకోవడం లేదని ఆర్డీవో కార్యాలయం మెట్లు ఎక్కింది. నా భర్త టేకుమాట్ల బాలయ్య 2012 సంవత్సరంలో చనిపోయి నా పెద్ద కొడుకు రాజన్న దగ్గర 10 సంవత్సరాలుగా ఉంటున్నా అని పేర్కొంది. అంతకుముందు ఉమ్మడి కుటుంబంగా ఉండే వాళ్ళమని తర్వాత నా చిన్న కుమారుడు ప్రభాకర్ 2012 సంవత్సరంలో వెళ్లానని,



ఇప్పటి వరకు చిన్న కుమారుడు పట్టించుకోకుండా ఉంటున్నాడని ఎన్ని సార్లు పెద్ద మనుషుల సమక్షంలో చెప్పిన నన్ను చిన్న కుమారుడు ఆదుకోవడం లేదని, చిన్న కుమారుడు ప్రభాకర్ పై తగిన చర్యలు తీసుకోవాలని తల్లిగా నాకు న్యాయం చేయాలని ఆర్డీవో కార్యాలయంలో ఏ.ఓ. కు వినతిపత్రం ఇచ్చి విన్నవించారు.

## ప్రపంచాన్ని
# మార్చగలిగే శక్తి విద్యకే ఉంది

**విద్యార్థులకు దిశానిర్దేశం చేసిన పూర్వ విద్యార్థి**

**సికింద్రాబాద్, జనవరి 21 ( ప్రజామంటలు):** ప్రపంచాన్ని మార్చగలిగేంత శక్తి ఉన్నది ఒక్క చదువుకు మాత్రమే నని, విద్యను అశ్రద్ద చేయకుండా శ్రద్దగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ డైరెక్టర్ డా.



మంచాల శ్రీనివాస్ విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. రాజపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1984%--%1985 ఎస్సెస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థి అయిన డా. మంచాల శ్రీనివాస్ ఈ సందర్భంగా 25 జతల క్రీడా దుస్తులను ( జెర్సీలు) బూరుగు మహేందర్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు అందచేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ జాగృతి ఉపాధ్యక్షురాలు వరలక్ష్మి శ్రీనివాస్ మాట్లాడుతూ....విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణను అలవర్చుకోవాలని, అప్పుడే జీవితంలో సక్సెస్ అవుతారని అన్నారు. కార్యక్రమానికి సభాధ్యక్షులుగా బూరుగు మహేందర్ రెడ్డి వ్యవహరించగా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్
# నూతన పాలకవర్గ కమిటీ ప్రకటన

**హుస్నాబాద్ జనవరి 21 (ప్రజామంటలు):** హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. అందులో చైర్మన్ గా ఎడబోయిన రజినీ, వైస్ చైర్మన్ గా రామోజు రజిత, డైరెక్టర్లుగా పెసరు శ్రీనివాస్, కొత్త కైలాసం, బొంకూరి వీరయ్య, చెన్నబోయిన దేవేందర్, అలుమల్ల ప్రభాకర్ రెడ్డి, గడగోని కొమురయ్య,మాలోతు సీతారాం, బత్తుల శ్రీకాంత్, పంజ సంపత్, చొప్పరి శ్రీనివాస్, జిల్ల రవీందర్, కొత్త శ్రీనివాస్ పేర్లను ప్రకటించింది ఈ సందర్భంగా ఎంఎల్ఏ వి. సతీశ్ కుమార్ నూతనంగా ఎన్నకైన పాలకవర్గంకు శుభాకాంక్షలు తెలియచేశారు.



GOVERNMENT OF TELANGANA
ABSTRACT

Agriculture and Cooperation Department – Agricultural Market Committees – Constitution of Agricultural Market Committee, Husnabad, Siddipet District – Notification – Issued.

AGRICULTURE AND COOPERATION (MKT-I) DEPARTMENT

G.O.Rt.No.23 Dated:21.01.2023,
Read the following:-

1. Memo No.2599/Mktg.1/2018, A&C (MKT.I) Dept Dt:30.04.2018.
2. From Director of Agricultural Marketing, Hyderabad Lr.No.AGM/STRY/S-III/234330/2020, Dt.10.01.2023.

<<<0>>>

ORDER:-

The following notification shall be published in the next issue of the Telangana Extraordinary Gazette:

NOTIFICATION

In exercise of the powers conferred under Section 6(1) and also sub-section (1) and (2) of Section 5 of Telangana (Agricultural Produce and Live Stock) Markets Act, 1966 (Act 16 of 1966) as amended from time to time, the Government of Telangana hereby constitutes the Agricultural Market Committee, Husnabad, Siddipet District with the following members for a period of Two (2) Years from the date of issue of this order.

| SL. No | Name of the Candidate and Father's Name S/Sri/ Smt. | Nominated as |
|---|---|---|
| 1 | Adaboina Rajani, W/o Thirupathi Reddy | Chairperson |
| 2 | Ramoju Rajitha, W/o Krishna Chary | Vice-Chairperson |
| 3. | Pesaru Srinivas, S/o Sailu | Member |
| 4. | Kotha Kailasam, S/o Mallaiah | Member |
| 5. | Bonkuri Veeraiah, S/o Mondaiah | Member |
| 6. | Chennaboina Devender, S/o Ilaiah | Member |
| 7. | Alumalla Prabhakar Reddy, S/o Ram Reddy | Member |
| 8. | Gadagoni Komraiah, S/o Venkataiah | Member |
| 9. | Malothu Seetharam, S/o Vasaram | Member |
| 10. | Bathula Srikanth, S/o Kanakaiah | Member |
| 11. | Panja Sampath, S/o Rajaiah | Member |
| 12. | Choppari Srinivas, S/o Papaiah | Member |
| 13. | Jilla Ravinder, S/o Veerestham | Member |
| 14. | Kotha Srinivas, S/o Veeraiah | Member |
| 15 | Chairman, PACS, Husnabad | Member |
| 16 | District Marketing Officer, Siddipet | Member |
| 17 | Assistant Director of Agriculture, Husnabad | Member |
| 18 | Chairperson, Municipality, Husnabad | Member |

2. The Director of Agricultural Marketing, Telangana State, Hyderabad is requested to take necessary action in the matter accordingly.


(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)



ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన శిలగాని హాసిని అనే 10వ తరగతి చదివే విద్యార్థినీ ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య. దర్యాప్తు చేస్తున్న పోలీసులు.

# శనీశ్వరాలయములో తిలాభిషేకాలు

**కోరట్ల జనవరి 21 (ప్రజామంటలు):** పట్టణానికి సమీపంలో అయ్యప్ప గుట్టపై గల శనీశ్వరా ఆలయములో శని అమావాస్య సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు



పాలెపు రామకృష్ణ శర్మ ఆధ్వర్యంలో ఉదయం గణపతి, గౌరీ పూజ పుణ్యాహ వాచాణం, కళాశాస్థాపన తర్వాత శనీశ్వరా మూలవిరాట్టుకు తిలాభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షులు ఛిద్రలా నారాయణ, అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



పెగడపల్లి 33/11 కె.వి. ఎల్లాపూర్ సబ్ స్టేషన్ లోని 5 ఎం.వి.ఏ. ట్రాన్స్ఫార్మర్ యొక్క ఆన్ లోడ్ టాప్ చేంజర్ చేడి పోయిన భాగాలను చాక చక్యముగా రిపేర్ చేసినందుకు ఎంఆర్టి విభాగం కు చెందిన అనిల్ కుమార్, ఏఈ, టిఆర్ఈని, టిఆర్ఈ సిబ్బంది మదన్ లాల్, కోమల్ రెడ్డి, రమేష్ లను అభినందనలు తెలియ చేసిన ఎస్ఈ జి. సత్యనారాయణ

## పార్టీ ఫిరాయించిన గోపిశర్మ, ఎంపిటిసి పదవికి రాజీనామా చేయాలి

**గాంధీనగర్ ఉపసర్పంచ్ ఆనపురం శ్రీనివాస్**

**భీమదేవరపల్లి జనవరి 21 (ప్రజామంటలు):** కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేయకుండా, బీజేపీ పార్టీలో చేరిన మాణిక్యాపుర్ కు చెందిన గోపిశర్మ తన ఎంపిటిసి పదవికి రాజీనామా చేయాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బీ ఫామ్ పై గెలిచి, పదవిని పొంది ప్యాకేజీకి అమ్ముడు పోయి కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేసిన గోపిశర్మ బేషరతుగా ఎంపిటిసి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాణిక్యాపూర్ ఉప సర్పంచ్ ముద్దసాని సదానందం, గాంధీనగర్ ఉప సర్పంచ్ అనపురం శ్రీనివాస్, నాయకులు అయిలవేన సాంబయ్య, గాంధీనగర్ గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం కనుకయ్య, పిల్లి సంపత్, ఎదులాపురం సాంబయ్య, ఏనుగుల సమ్మయ్య, తూముల ఎల్లయ్య, తాల్లపెల్లి రమేష్, అడేపు అయిలయ్య, రామరపు రాజయ్య, రాంపెల్లి సాంబయ్య, రామారావు అయిలయ్యలు పాల్గొన్నారు.



## కోరుట్ల బ్రాహ్మణ సంఘ సభ్యుల సంతాపం

**కోరుట్ల జనవరి 21 (ప్రజామంటలు):** ఈ నెల 10వ తారీఖున మరణించిన బ్రహ్మన్న ఉమామహేశ్వర శర్మకు సంఘ సభ్యులు సంతాపం తెలుపుతూ వారి



ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు సేనాపతి ప్రవీణ్, భరద్వాజ్ శర్మ, పాలెపు రాము శర్మ, రాధాకృష్ణ, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## కోరుట్ల గవర్నమెంట్ జూనియర్ కాలేజ్‌లో స్పోర్ట్స్ కల్చరర్స్ డే సెలబ్రేషన్స్

**కోరుట్ల జనవరి 21 (ప్రజామంటలు):** గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ లో స్పోర్ట్స్ కల్చర్ డే కార్యక్రమం నిర్వహించగా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు అన్నం అనిల్ పాల్గొన్నారు. కాలేజీ




నిర్వహించిన గేమ్స్ లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.... విద్యార్థులందరూ ఇష్టంతో కష్టపడి చదివి కని పెంచిన తల్లిదండ్రులకు చదువు చెప్పిన లెక్చరర్స్ కి కాలేజీకి మంచి పేరు తీసుకొచ్చే విధంగా చదవి ర్యాంకులు సాధించాలని ఎలాంటి చెడు వ్యసనాలకు బానిస కాకుండా భవిష్యత్తును జాగ్రత్తగా కాపాడుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటుగా జిల్లా నూడల్ ఆఫీసర్ వి. నారాయణ, కాలేజ్ ప్రిన్సిపాల్ జిందం రాజేష్, ఎంఎ బారి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్, భూపతి సార్, లెక్చరర్స్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య జూనియర్ కళాశాల వీడ్కోలు హంగామా

**కోరుట్ల జనవరి 21 (ప్రజామంటలు):** స్థానిక శ్రీ చైతన్య జూనియర్ కళాశాల వీడ్కోలు సమావేశం చాల హుషారుగా సాగింది. విద్యార్థులు ఆటపాటలతో హోరేంత్తించారు. పిల్లల నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. సెకండ్




ఇయర్ విద్యార్థులు కళాశాలతో వారి అనుభవాలు పంచుకున్నారు. మొదటి సంవత్సర విద్యార్థులకు సూచనలు ఇచ్చారు. ఇట్టి కార్యక్రమం కు వచ్చిన అతిథులు మాట్లాడుతూ.... విద్యార్థులు క్రమశిక్షణతో ఉండాలని, మంచిగా చదివి ఉన్నత స్థాయికి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కారస్పాండంట్ నలువాల శేఖర్ రెడ్డి, ముసిపట్ల రాజేందర్, ప్రిన్సిపాల్ శ్వేతా, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## అత్త తిట్టిందని నాటు కొడవలితో దాడి చేసిన కోడలు

**మహాదేవపూర్ జనవరి 21 (ప్రజామంటలు):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో అత్త తిట్టిందనే నెపంతో ఏకంగా అత్తపై నాటు కొడవలితో కోడలు దాడి చేసింది. మహాదేవపూర్ మండలంలోని ఎడపల్లి గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకుంది. దుర్గం మొండెక్క (70), పై కోడలు స్వప్న నాటుకోడవలితో దాడికి పాల్పడడంతో సామాజిక హాస్పిటల్ తీసుకురాగా పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు.

## కుంటలు, చెరువుల విధ్వంసాన్ని అధికారులు అడ్డుకోవాలి

**జడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్**

**చిగురుమామిడి జనవరి 21 (ప్రజామంటలు):** గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న కుంటలు, చెరువులు అన్యాక్రాంతం కాకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని చిగురుమామిడి జడ్పీటీసీ సభ్యులు, జిల్లా ముదిరాజ్ సంఘం నాయకులు గీకురు రవీందర్ రెవిన్యూ





మరియు ఇర్రిగేషన్ అధికారులను కోరారు. చిగురుమామిడి మండల కేంద్రంలో సర్వేనెంబర్ 1178లో 1.12 ఎకరాల విస్తీర్ణం గల తుపాకులకుంట రియల్ ఎస్టేట్ దారులు ఆక్రమించుకోవడం అమానుషమని ఆక్రమణదారులపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మండల తాసిల్దార్ మరియు జిల్లా రెవిన్యూ ఇరిగేషన్ శాఖ అధికారులు కోరారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ తుపాకులకుంటలో చిగురుమామిడి మత్స కార్మిక సంఘం వాళ్ళం చేప పిల్లలను పెంచి, చేపలు పట్టుచున్నామన్నారు. రెండు రోజుల క్రితం రాత్రికి రాత్రే చెట్లను నరికి కుంట కట్టను పూర్తిగా ధ్వంసం చేశారన్నారు. భూ కబ్జా దారులు జిల్లాలో చాలా చోట్ల కుంటలను చెరువులను పూడ్చి ఆక్రమించుకుంటు, ముదిరాజు మత్స్య కార్మికుల జీవనాధారాన్ని కొల్లగొడుతున్నారు. ఒకవైపు ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి మిషన్ కాకతీయ పేరుతో చెరువుల పూడికతీత పనులు చేపడుతూ సమృద్ధిగా నీటి నిల్వను పెంచుతుంది. ముఖ్యమంత్రి కెసిఆర్ చెరువుల పునరుద్ధరణతో రైతులకు మత్స్యకారులకు మేలు చేస్తున్నారు. గతం లోనే చెరువు కుంటలకు హద్దులు బిగించి అన్యాక్రాంతం కాకుండా చూడాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. కానీ అధికారుల నిర్లక్ష్యంతో ఎక్కడ కూడా కుంట చెరువులకు హద్దులు ఏర్పాటు చేయకపోవడం వల్లే కబ్జాకు గురైతున్నాయన్నారు. చెరువు గుంటలకు హద్దులు బిగించి అన్యాక్రాంతం కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదే అన్నారు. విధ్వంసకారులపై తగిన చర్యలు తీసుకుంటూ కుంట కట్టను యధావిధిగా పునరుద్ధరించాలని శాసనసభ్యులు వొడితెల సతీష్ కుమార్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. తహసిల్దార్ కు ఫిర్యాదు చేసిన వారిలో జడ్పీటీసీతో పాటు స్థానిక సర్పంచ్ బెజ్జంకి లక్ష్మణ్, మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు పెసరి రాజేశం, చిగురుమామిడి, రేకొండ, ముదిమాణిక్యం మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల అధ్యక్షులు చెరుకు సంజీవ్ కుమార్, గందె చిరంజీవి, జక్కుల బాబు, పొన్నం వెంకటరాజయ్య, పొగాకుల రమేష్, గూడ సతీష్, బొల్లి రాములు, పొన్నం బాలయ్య, బొల్లి పర్శరాములు, పొన్నం మల్లయ్య ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## త్వరలో జరగబోయే ఉపాధ్యాయ ప్రమోషన్లలో 10 శాతం రిజర్వేషన్లు పాటించాలి

**జగిత్యాల జనవరి 21 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల యొక్క రిజర్వేషన్ను జీవో నెంబర్ 33 ద్వారా ఆరు శాతం నుంచి 10 శాతానికి పెంచుతూ గతంలోనే ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. దానికి అనుగుణంగా జీవో నెంబర్ 130 ద్వారా ఒకటి నుంచి 100 రోస్టర్ పాయింట్లలో ఎస్టీలకు పెంచిన రిజర్వేషన్లకు అనుగుణంగా రోస్టర్ పాయింట్లను మార్చుతూ ఓపెన్ కేటగిరి లో ఉన్న నాలుగు రోస్టర్ పాయింట్లను ఎస్టీలకు కేటాయిస్తూ రిజర్వేషన్ ఆఫ్ రోస్టర్ పాయింట్లను నూతనంగా విడుదల చేసింది. త్వరలో జరగబోయే



ఉపాధ్యాయుల బదిలీలు ప్రమోషన్లలో నూతన రోస్టర్ పాయింట్ల ప్రకారం ప్రమోషన్లు ఇవ్వాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం. జగిత్యాల జిల్లా అధ్యక్షులు సునావత్ రాజు, ప్రధాన కార్యదర్శి నీలేటి ఎల్లయ్య తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడమైనది. ప్రభుత్వం నూతన రోస్టర్ విధానాన్ని ప్రకటిస్తూ నోటిఫికేషన్ జారీ చేసి ఆయా జిల్లాల కలెక్టర్లకు మరియు విద్యాశాఖ అధికారులకు గతంలోనే పంపిందని, ఓపెన్ కేటగిరి లోని 15, 42, 67, 92 పాయింట్లను ఎస్టీలకు కేటాయిస్తూ మార్పులు చేసింది. ఈ విషయంపై ఆయా జిల్లా విద్యాశాఖ అధికారులు కలెక్టర్లు సమన్వయంతో జీవోను పరిశీలించి ఎస్టీ ఉపాధ్యాయులకు పెంచిన 10 శాతం రిజర్వేషన్ ప్రకారము ప్రమోషన్లు వచ్చే విధంగా కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## సనత్ నగర్ నుంచి షరీఫ్ అజ్మీర్ దర్గా యాత్ర

**సికింద్రాబాద్ జనవరి 21 (ప్రజామంటలు):** సనత్ నగర్ కు చెందిన పలువురు ముస్లిం సోదరులు రాజస్థాన్ లోని ప్రముఖ షరీఫ్ అజ్మీర్ దర్గా యాత్రకు శనివారం బయలు దేరి వెళ్లారు. ఈసందర్భంగా యాత్రకు వెళ్ళుతున్న షేక్ సిరాజ్, షాన్ వాజ్,అబ్దుల్ సత్తార్, మహ్మద్ రహీం, మహ్మద్ ముర్దార్, మహ్మద్ ఖలీం, మహ్మద్ నజీబ్ లకు మాజీ మంత్రి, బీజేపీ సీనియర్ నాయకులు మర్రి శశిధర్ రెడ్డి వీడ్కోలు చెబుతూ, అజ్మీర్ రైల్ ఎక్కించారు. కార్యక్రమంలో నాయకులు దయానంద్, మల్లేశ్, రవీందర్ రెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## జిమ్మిక్కుల కేసీఆరూ.. నీ ట్రాప్‌లో టీచర్లు పడబోరు....

**టీచర్ల ఎమ్మెల్సీ ఎన్నికల్లో లబ్దికై ప్రమోషన్లు, బదిలీల మాట**

**వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ కు టీచర్లచే చక్కని గుణపాఠం**

**మాజీ మంత్రి, బీజేపీ నేత మర్రి శశిధర్ రెడ్డి**

**సికింద్రాబాద్ జనవరి 21 (ప్రజామంటలు):** టీచర్ల ఎమ్మెల్సీ ఎన్నికలు ఉన్నందునే రాష్ట్ర ప్రభుత్వం టీచర్ల ప్రమోషన్లు, బదిలీల అంశాన్ని తెరపైకి తెచ్చిందని, ఎన్నికల్లో లబ్ది పొందాలనే దురాశతో ఉన్న ప్రభుత్వం ప్రమోషన్లు, బదిలీల ప్రక్రియను ఎటూ తేల్చకుండా ఎన్నికల వరకు తీసుకు వెళ్ళే ప్రయత్నాలు జరుగుతున్నాయని మాజీ మంత్రి, బీజేపీ నాయకులు మర్రి శశిధర్ రెడ్డి ఆరోపించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.... టీచర్ల బదిలీలు, ప్రమోషన్లపై ఎన్నోసార్లు సమావేశాలు, రివ్యూలు జరిగినప్పటికీ ఇప్పటివరకు స్పౌజ్ (



దంపతులు) టీచర్ల బదిలీలపై ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెల్లడించకపోవడం అన్యాయమన్నారు. ఇప్పటికైన ముఖ్యమంత్రి ఈ అంశంపై స్పష్టమైన నిర్ణయాన్ని తెలిపాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని జిమ్మిక్కులు చేసిన టీచర్లు ఇక కేసీఆర్ కల్లబొల్లి హామీలను నమ్మే స్థితిలో లేరని, వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు సాధారణ ఎన్నికల్లో కేసీఆర్ కు టీచర్లు చక్కని గుణపాఠం చెబుతారని మర్రి శశిధర్ రెడ్డి పేర్కొన్నారు.

## ఈ ఏడాది మూడు శ్రీవారి ఆలయాలు ప్రారంభం

**తిరుమల, జనవరి 21 (ప్రజామంటలు) :** తిరుమల, తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో మూడు చోట్ల శ్రీవారి ఆలయాలను ప్రారంభిస్తున్నామని టీటీడీ చైర్మన్ ధర్మారెడ్డి వెల్లడించారు. మే 4న సీతంపేటలో, మే 22న రంపచోడవరం ఆలయంలో శ్రీవారి విగ్రహ ప్రతిష్ట, జూన్ 4న జమ్ములో ప్రారంభించనున్నట్లు తెలిపారు.

**టీటీడీకి రూ.24 లక్షలు విరాళం**

శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ ట్రస్టుకు భక్తులు రూ.24లక్షలు విరాళంగా అందించారు. తిరుపతిలోని శ్రీ పద్మావతి విశ్రాంతి గృహంలో టీటీడీ చైర్మన్ వైవి.సుబ్బారెడ్డికి దాతలు విరాళం డీడీలను అందజేశారు.హైదరాబాదుకు చెందిన ఈవీఎస్ఆర్ కన్సల్టెన్సీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ తరపున వారి ప్రతినిధి తిరుపతికి చెందిన రాఘవేంద్ర రూ. 10,00,116 లక్షలు విరాళం అందించారు. అదేవిధంగా బెంగళూరుకు చెందిన కేసీ.రెడ్డి, సరోజమ్మ వెల్ఫేర్ ఫౌండేషన్ తరఫున ఎస్వీబీసీ బోర్డు సభ్యురాలు వసంత కవిత రూ.2 లక్షలు విరాళంగా అందించారు.

**ఆగమోక్తంగా దుర్గా, లక్ష్మీ, సరస్వతి హోమం**

తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో జరుగుతున్న హోమ మహోత్సవాల్లో భాగంగా శ్రీ దుర్గా, లక్ష్మీ, సరస్వతి హోమం



ఆగమోక్తంగా నిర్వహించారు. ఇందులో భాగంగా యాగశాలలో ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు గణపతి పూజ, పుణ్యాహవాచనం, కలశ స్థాపన, అగ్ని ప్రతిష్ట, శ్రీ దుర్గా, లక్ష్మీ, సరస్వతి హోమం, పూర్ణాహుతి నిర్వహించారు

## మోతీ నగర్‌లో నేడు ఉచిత వైద్య ఆరోగ్య ఔషధ శిబిరం

**సికింద్రాబాద్ జనవరి 21 (ప్రజామంటలు):** ఎర్రగడ్డ మోతీ నగర్ లోని డాన్ బోస్కో హైస్కూల్ లో ఈనెల 22 ఆదివారం కోహెన్స్ లైఫ్ సైన్సెస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య ఔషద శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు జనహిత



సేవా ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కొనసాగే ఈ శిబిరంలో గైనకాలజీ, ఆర్థోపెడిక్, పీడియాట్రిక్, జనరల్ మెడిసన్ తదితర విభాగాలకు చెందిన నారాయణ మల్లారెడ్డి ఆసుపత్రి వైద్య నిపుణులు శిబిరానికి వచ్చే వారికి వైద్య పరీక్షలు నిర్వహించి,ఉచితంగా మందులను కూడ ఇస్తారని వారు పేర్కొన్నారు. ఎర్రగడ్డ, మోతీనగర్ పరిసరాల ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

## ఆన్లైన్ ద్వారా కరెంట్ బిల్లులు చెల్లించాలని అవగాహన సదస్సు

**బుగ్గారం జనవరి 21 (ప్రజామంటలు):** మండలం నేరెళ్ల సెక్షన్ పరిధిలోని వెలుగొండ గ్రామంలో 100% ఆన్లైన్ ద్వారా కరెంట్ బిల్లులు చెల్లించాలని అవగాహనా సదస్సు ను, జి. సత్యనారాయణ, ఎస్ఈ, టిఎస్ఎన్పిడి సిఎల్, జగిత్యాల సర్పంచ్ గాదె తిరుపతి ఉపసర్పంచ్ అక్కల రాజమల్లు ఎంపిటిసి




రేండ్ల రవీందర్ సమక్షంలో నిర్వహించారు. త్వరలో సిఎండి గోపాలరావు వెలుగొండ గ్రామములో పర్యటించనున్నారు. ఈ గ్రామములో విద్యుత్ సమస్యల నివారణకు దత్తత తీసుకొని అన్ని విద్యుత్ సమస్యలు తీర్చే విధముగా చర్యలు తీసుకుంటున్నామని ఎస్ఈ తెలిపారు.



జగిత్యాల జిల్లా పట్టణ గీత పారిశ్రామిక గౌడ సంఘం, ఫంక్షన్ హాల్ నిర్మాణం పనులను పరిశీలించిన జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్, జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు డా. గొల్లపల్లి చంద్రశేఖర్ గౌడ్. స్థానిక ఎమ్మెల్యే సహకారంతో రూ. 25,00,000 తో గాను ఫంక్షన్ హాల్ కు అదనంగా రూ. 1,0,0000 కేటాయించాలని ఎమ్మెల్యేని కోరడమైనది. వారితో పాటు కాంట్రాక్టర్ రామ్మూర్తి ఉన్నారు.

## నేడు సిటీలోని ఫుట్ పాత్‌లపై స్కై ఫౌండేషన్ 221 వ ఫుడ్డు డ్రైవ్

**సికింద్రాబాద్ జనవరి 21 (ప్రజామంటలు):** పద్మారావునగర్ కు చెందిన స్కై ఫౌండేషన్ ఈనెల 22 ఆదివారం సిటీలోని పలు ప్రధాన రహదారుల




పక్కన ఫుట్ పాత్ లపై నివసిస్తున్న అనాధలు,అభాగ్యులకు అన్నదానం నిర్వహించనున్నది. గత 221 వారాలుగా తాము రోడ్డు పక్కన ఏ ఆధారం లేకుండా దుర్భర జీవితం గడుపుతున్న వారికి క్రమం తప్పకుండా అన్నదానం నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ ప్రెసిడెంట్ డా. వై. సంజీవ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ. పావని లు తెలిపారు.

దళపతి విజయ్ ప్రధాన పాత్రలో నటించిన ద్విభాషా చిత్రం 'వారసుడు'. వంశీ పైడిపల్లి దర్శకత్వం వహించిన ఈ సినిమా సంక్రాంతి కానుకగా విడుదలై మిక్స్ టాక్ తెచ్చుకుంది. తమిళంలో పర్వాలేదనిపించే కలెక్షన్‌లు రాబడుతున్న.. తెలుగులో మాత్రం ఆశించిన స్థాయిలో రాబట్టలేకపోతుంది. పైగా పోటీగా 'వీరసింహా రెడ్డి', 'వాల్తేరు వీరయ్య'ల వంటి మాస్ సినిమాలు ఉండటంతో తెలుగు ప్రేక్షకులు వారసుడును పట్టించుకోవడం లేదు. అంతేకాకుండా పలు తెలుగు సినిమాల రిఫరెన్స్‌లు కూడా ఈ సినిమాలో కనబడుతున్నట్లు పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇక ఇప్పటివరకు ఈ సినిమా రూ.200 కోట్లకు పైగా గ్రాస్‌ను రాబట్టింది. ఇదిలా ఉంటే ఈ సినిమా ఓటీటీ రిలీజ్ డేట్‌కు సంబంధించిన ఓ వార్త నెట్టింట తెగ వైరల్ అవుతుంది.



## అమెజాన్‌కు వారసుడు ఓటిటి హక్కులు

ఈ సినిమా హక్కులను అమెజాన్ ప్రైమ్ సంస్థ దక్కించుకుంది. కాగా ఫిబ్రవరి 10 నుండి ఈ సినిమా స్ట్రీమింగ్ కానున్నట్లు తెలుస్తుంది. అయితే సినిమాకు డివైడ్ టాక్ రావడం, కలెక్షన్‌లు తగ్గుముఖం పట్టడంతో చిత్రబృందం అమెజాన్‌తో మరో డీల్‌ను కుదుర్చుకుందట. దాంతో ముందుగా ఒప్పందం కుదుర్చుకున్న డేట్‌ను ప్రీ పోన్ చేస్తున్నారని టాక్. అయితే ఇందులో నిజమెంతుందో తెలియాలంటే మేకర్స్ నుండి అధికారిక ప్రకటన వచ్చే వరకు వేచి చూడాల్సిందే. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ సినిమాకు వంశీ పైడిపల్లి దర్శకత్వం వహించాడు. విజయ్‌కు జోడీగా రష్మిక మందన్న నటించింది. శ్రీ వెంకటేశ్వరా క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు, శిరీష్ అత్యంత భారీ బ్జడెట్‌తో ఈ సినిమాను నిర్మించాడు. నిజానికి ఈ సినిమా జనవరి 11నే తెలుగులో రిలీజ్ కావాల్సి ఉంది. కానీ పలు కారణాల వల్ల మూడు రోజులు వెనక్కి జరిగింది. అయితే ముందచ్చుంటే మాత్రం ఈ సినిమా రిజల్ట్ వేరేలా ఉండేది.

## తగ్గేదేలే ..అంటున్న తమన్నా

### చిరుతో పాటు తైలవాతోనూ హీరోయిన్‌గా ఎంపిక








తమన్నా హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చి పద్దెనిమిదేళ్లు కావస్తున్నా, ఇప్పటికీ కొత్త హీరోయిన్స్‌కు పోటీ ఇస్తూ దూసుకెళుతోంది. ప్రస్తుతం తెలుగులో చిరంజీవికి జంటగా 'భోళా శంకర్'లో నటిస్తుంది. ఈ మూవీని మెహర్ రమేష్ డైరెక్ట్ చేస్తున్నాడు. ఇటీవలే కొత్త షెడ్యూల్ మొదలైంది. 'సైరా నరసింహారెడ్డి' తర్వాత చిరంజీవికి జంటగా నటిస్తున్న రెండో సినిమా ఇది. అయితే ఈ సినిమా సెట్స్‌పై ఉండగానే ఈ అమ్మడు రజనీకాంత్ సినిమాలో చాన్స్ అందుకుంది. 'డాక్టర్' ఫేమ్ నెల్సన్ దిలీప్ కుమార్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీలో తలైవాకి జంటగా తమన్నాను ఫైనల్ చేసినట్టు సన్ పిక్చర్స్ సంస్థ అనౌన్స్ చేసింది. ఇప్పటికే షూటింగ్‌లో కూడా జాయిన్ అయింది. ఇక్కడ చిరంజీవి, అక్కడ రజినీకాంత్ సినిమాల్లో నటిస్తూ, స్టార్ హీరోల బెస్ట్ చాయిస్‌గా మారింది తమన్నా. ఇక బాలీవుడ్ మూవీ 'బోలే చుడియన్'లో నటిస్తున్న ఆమె, మరోవైపు మాలీవుడ్‌లోనూ ఎంట్రీ ఇస్తోంది. దిలీప్‌కు జంటగా 'బాంద్రా' అనే సినిమాలో యాక్ట్ చేస్తోంది. ఇలా నాలుగు భాషల్లో నాలుగు సినిమాలు చేస్తూ బిజీగా ఉన్నప్పటికీ, ఓ బాలీవుడ్ యాక్టర్‌తో ఆమె డేటింగ్ చేస్తుందనే ప్రచారం జరుగుతోంది. కొద్ది నెలల క్రితం ఓ బిజినెస్ మ్యాన్‌తో మ్యారేజ్ అనే వార్తలు వస్తే.. 'ఎఫ్ 3'లోని తన మేల్ గెటప్ వీడియో పోస్ట్ చేసి కౌంటర్ ఇచ్చింది. మరి తమన్నా ఈసారి ఎలా రియాక్ట్ అవుతుందో!



## వచ్చే సంక్రాంతి బరిలో పుష్ప-2

2023 సంక్రాంతికి మెగాస్టార్ చిరంజీవి నటించిన వాల్తేరు వీరయ్య ,నందమూరి బాలకృష్ణ నటించిన వీర సింహారెడ్డి సినిమాలు వచ్చిన విషయం తెల్సిందే. మెగా వర్సెస్ నందమూరి అన్నట్లుగా సాగిన సంక్రాంతి పోరు వచ్చే ఏడాది మరింత రసవత్తరంగా ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. మెగా కాంపౌండ్ తో పాటు ఇండస్ట్రీ వర్గాల్లో జరుగుతున్న ప్రచారం ప్రకారం మెగా హీరోలు ఇద్దరు వచ్చే ఏడాది సంక్రాంతి పై దృష్టి పెట్టారు అనే వార్తలు వస్తున్నాయి. ఆ ఇద్దరు హీరోలు రామ్ చరణ్ మరియు అల్లు అర్జున్. ఇద్దరు కూడా సంక్రాంతికే తమ సినిమాలు తీసుకు రావాలని పోటీ పడుతున్నారనే ప్రచారం జరుగుతోంది. శంకర్ దర్శకత్వంలో దిల్ రాజు నిర్మిస్తున్న ఆర్సీ15 సినిమా తో రామ్ చరణ్ ఈ ఏడాదిలో రావాలని భావించినా కూడా కొన్ని కారణాల వల్ల సినిమా షూటింగ్ ఆలస్యం అవుతుంది. అందుకే సంక్రాంతి వరకు వెయిట్ చేయాల్సి రావచ్చు. పైగా దిల్ రాజుకు సంక్రాంతి సీజన్ కలిసి వస్తుంది. అందుకే రామ్ చరణ్.. శంకర్ మూవీ ని వచ్చే ఏడాది సంక్రాంతికే విడుదల చేసే అవకాశాలు ఉన్నాయి. ఇక సూపర్ హిట్ మూవీ పుష్ప సీక్వెల్ గా రూపొందుతున్న పుష్ప 2 ను ఇటీవలే ప్రారంభించారు. ఎప్పుడెప్పుడా అంటూ ఎదురు చూస్తున్న పుష్ప సినిమా యొక్క సీక్వెల్ ను కూడా వచ్చే ఏడాది సంక్రాంతికే విడుదల చేయాలని మైత్రి మూవీ మేకర్స్ వారు భావిస్తున్నారు. మైత్రి వారు మొన్న సంక్రాంతికి రెండు సినిమాలతో వచ్చారు. కనుక వచ్చే సంక్రాంతికి కచ్చితంగా పుష్ప 2 ను తీసుకు వచ్చే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. కేవలం ఈ మెగా హీరోల సినిమాలు మాత్రమే కాకుండా మరి కొన్ని పెద్ద హీరోల సినిమాలు,ఇతర చిన్న సినిమాలు కూడా వచ్చే ఏడాది సంక్రాంతి పై కన్నేశాయి. ఇంకా ఏడాది సమయం ఉండగానే కర్చీఫ్ ను వేసుకునేందుకు హీరోలు పోటీ పడుతున్నారు. రెండు మూడు నెలల్లో అధికారికంగా కూడా ప్రకటనలు వచ్చినా ఆశ్చర్యం లేదు.




## అమిగోస్‌లో జోగయ్య పాటకు ఫిదా

'బింబిసార'తో సూపర్ హిట్ అందుకున్న కళ్యాణ్ రామ్, 'అమిగోస్' అనే వెరైటీ కాన్సెప్ట్ మూవీతో ప్రేక్షకుల ముందుకొస్తున్నాడు. ఆషికా రంగనాథ్ హీరోయిన్. రాజేంద్ర రెడ్డి దర్శకత్వంలో నవీన్ ఎర్నేని, యలమంచిలి రవి శంకర్ నిర్మిస్తున్నారు. ఇటీవల టీజర్‌ను విడుదల చేసిన టీమ్, శుక్రవారం 'యెక యెక యెక.. ఎక్కడుందో స్నేహం వెదికాం' అనే లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు. జిబ్రాన్ కంపోజ్ చేసిన ఈ పాటను అనురాగ్ కులకర్ణి పాడాడు. 'ఒకరికి ఒకరం దొరికాం, రెక్కలు గట్టి ఎగిరొచ్చాం.. దిక్కులు దాటి దిగివచ్చాం, డెస్టినీ పిలుపుకి బదులిచ్చాం, దోస్తీ దివ్వెను వెలిగించాం, అచ్చు గుద్దినట్టు, పోత పోసినట్టు ఒక్కలాగే మనం ఉన్నాం కదా, మాట తీరు..తెన్ను వేరే అయినా గానీ, జట్టు కట్టి జర్నీ చేద్దాం పదా' అంటూ రామజోగయ్య శాస్త్రి రాసిన లిరిక్స్ ఇంప్రెస్ చేస్తున్నాయి. ఒకరికొకరు సంబంధం లేకపోయినా ఒకేలా ఉన్న మంజునాథ్, సిద్దార్థ్, మైఖేల్ అనే ముగ్గురి మధ్య రిలేషన్‌ను తెలియజేసేలా ఉందీ పాట. ఫిబ్రవరి 10న సినిమా విడుదల కానుంది.

## కొరటాల, ఎన్టీఆర్ కాంబోపై అభిమానుల ఆసక్తి





'ఆర్ఆర్ఆర్' చిత్రంలో ఎన్టీఆర్ నటనకు దేశవ్యాప్తంగానే కాక విదేశాల్లోనూ సూపర్ రెస్పాన్స్ వస్తోంది. దీంతో అతని నుండి రాబోయే నెక్స్ట్ మూవీ ఎలా ఉండబోతోందా అనే అంచనాలు కూడా పెరుగుతున్నాయి. కొరటాల శివ డైరెక్ట్ చేయబోయే ఈ సినిమా ఎన్టీఆర్ కెరీర్‌లో 30వ చిత్రం. నిజానికి ఇప్పటికే సెట్స్‌పైకి వెళ్లాల్సి ఉంది. అయితే 'ఆర్ఆర్ఆర్'తో పెరిగిన ఎన్టీఆర్ ఇమేజ్‌ను దృష్టిలో ఉంచుకుని స్క్రిప్ట్ విషయంలో ఎక్కువ కేర్ తీసుకోవడంతో ఆలస్యమైనట్టు తెలుస్తోంది. ప్రస్తుతం్గ÷నైల్ స్క్రిప్ట్ రెడీ అవడంతో త్వరలో సినిమా స్టార్ట్ చేయబోతున్నారు. ఫిబ్రవరి సెకెండ్ వీక్‌లో ఓపెనింగ్ ఈవెంట్‌ను గ్రాండ్‌గా నిర్వహించబోతున్నట్టు తెలుస్తోంది. రామ్ చరణ్‌తో పాటు రాజమౌళి ఫ్యామిలీ, 'ఆర్ఆర్ఆర్' టీమ్ మొత్తం ప్రారంభానికి హాజరవబోతున్నారట. ముఖ్య అతిథిగా చిరంజీవిని ఆహ్వానించబోతున్నారని టాక్. కళ్యాణ్ రామ్ సమర్పణలో యువసుధ ఆర్ట్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. రత్నవేలు, సాబు సిరిల్, శ్రీకర ప్రసాద్ లాంటి ప్రముఖ టెక్నీషియన్స్ వర్క్ చేస్తున్నారు. హీరోయిన్, ఇతర నటీనటుల వివరాలను త్వరలో అనౌన్స్ చేయనున్నారు. వచ్చే ఏడాది ఏప్రిల్‌లో రిలీజ్ చేస్తామని ప్రకటించారు.





# యాక్షన్ థ్రిల్లర్‌గా హంట్

సుధీర్ బాబు హీరోగా తెరకెక్కుతున్న యాక్షన్ థ్రిల్లర్ మూవీ హంట్. ఈ సినిమాతో మహేష్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. సీనియర్ హీరో శ్రీకాంత్ కూడా ఈ మూవీలో కీలక పాత్రలో నటిస్తున్న సంగతి తెలిసిందే. అలాగే తమిళ హీరో భరత్ ఇందులో నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించబోతున్నారు. ఈ సినిమాలో సుధీర్ బాబు పోలీస్ ఆఫీసర్ పాత్రలో దర్శమిస్తున్నారు. ఒక కేసు ఇన్వెస్టిగేషన్ చేసే క్రమంలో గతాన్ని మర్చిపోయి మళ్ళీ దానిని చెరిగిపోయిన జ్ఞాపకాలతో ఎలా సాల్వ్ చేశారు అనేది కథలో కీలక పాయింటుగా ఉంది. సుధీర్ బాబు నుంచి వస్తున్న యాక్షన్ థ్రిల్లర్ మూవీ కావడంతో దీని మీద హైప్ భారీగానే ఉంది. ఇదిలా ఉంటే జనవరి 26న రిపబ్లిక్ డే రోజు రిలీజ్ కాబోతోంది. తాజా హంట్ మూవీ సెన్సార్ పూర్తి చేసుకుంది. ఈ సినిమాకి యూ/ఏ సర్టిఫికెట్ ని కేటాయించారు. యాక్షన్ థ్రిల్లర్ ఇన్వెస్టిగేషన్ డ్రామాగా ఈ చిత్రాన్ని ఆవిష్కరించారు. ఇక ఈ సినిమాలో శ్రీకాంత్ సీనియర్ పోలీస్ ఆఫీసర్ గా సపోర్టింగ్ కనిపించపోతున్నారు. ఈ మధ్యకాలం లో సుధీర్ బాబుకి సాలిడ్ హిట్ అయితే పడలేదు. ఆయన కెరియర్ లో ఇప్పటి వరకు వచ్చిన సక్సెస్ లో అన్ని కూడా కామెడీ ఫ్యామిలీ ఎంట్టంల్గ÷నర్ లవ్ స్టోరీ కథలతోనే వచ్చాయి. యాక్షన్ థ్రిల్లర్ బ్యాక్ డ్రాప్ లో కొన్ని సినిమాలు చేసిన కూడా కమర్షియల్ గా సక్సెస్ మాత్రం రాలేదు. అయినా కూడా మరోసారి అలాంటి యాక్షన్ థ్రిల్లర్ స్టోరీతో హంట్ సినిమాని చేశారు. ఈ నేపథ్యంలోనే హంట్ మూవీపై ఆయన చాలా హోప్స్ పెట్టుకున్నారు. ఈ సినిమాతో ఖచ్చితంగా హిట్ కొట్టాలని కసితో ఉన్నారు. దానికి తగ్గట్టుకుని తాజాగా రిలీజ్ అయిన ట్రైలర్ కూడా విశేషంగా ఆకట్టుకుంది. చాలాకాలం తర్వాత భరత్ సినిమా లో విలన్ పాత్రలో ఇంట్రెస్టింగ్ రోల్ లో కనిపించబోతున్నాడు. మరి ఈ మూవీ ప్రేక్షకులు ఏ మేరకు రంజంప చేస్తోంది అనేది వేచి చూడాలి.






PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com